



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 145 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 4 జనవరి 2025 పేజీలు : 12 వెల : 2/-


### కర్నాటకలో సీఎం కుర్చీ కోసం
## ఆట మొదలైంది !



**బెంగళూరు :** దక్షిణాదిన కర్ణాటకలో రెండేళ్ళ క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అలా బోణీ కొట్టి ఆ ప్రభావంతో తెలంగాణాలోనూ జెండా ఎగరేసింది. ఏడున్నర పదుల వయసు ఉన్న సిద్ధరామయ్యను కాంగ్రెస్ అధినాయకత్వం ముఖ్యమంత్రిగా చేసింది. అయితే ఆనాడు కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ గా డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పదవి కోసం చివరి దాకా పోటీ పడ్డారు. అయితే అధికారం చెరి సగం కాలానికి అని ఒక తెర వెనక ఒప్పందం కుదిరింది అన్న ప్రచారం కూడా సాగింది. ఇక చూస్తే శివకుమార్ కి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి కీలక శాఖలతో సమానమైన ప్రాధాన్యతను కల్పించారు. అయితే సిద్ధరామయ్య పదవీ కాలం ఈ నవంబర్ నాటికి రెండున్నరేళ్ళు పూర్తి అవుతుంది. దాంతో ఆ పదవిని డీకే శివకుమార్ కి ఇస్తారు అని ఆయన వర్గీయుల ప్రచారం జోరందుకుంది. మరో వైపు డీకే వ్యతిరేక వర్గాలు

మిగతా 2

## మంత్రి కాకముందే మెరుపులు



### నాగబాబు డిఫరెంట్ స్టయిల్.. !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఫైర్ బ్రాండ్ నాగబాబు.. త్వరలోనే మంత్రి కానున్నారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు రెండు నెలల కిందటే చెప్పారు. అయితే.. నాగబాబు మంత్రి అయ్యేందుకు మరో రెండు మాసాలు గడువు ఉందన్న చర్చ కొనసాగుతోంది. ఇంతలోనే నాగబాబు మెరుపులు మెరిపిస్తున్నారు. తన సత్తాను మరోసారి చాటుతున్నారు. కూటమి

మిగతా 2

## తెలంగాణలో బీజేపీకి కొత్త చీఫ్



### తెరపైకి కొత్త పేర్లు.. పదవులు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** అదిగో తెలంగాణ.. ఇదిగో అధికారం అంటూ అసెంబ్లీ ఎన్నికల ముందు హడావుడి చేసి.. తీరా ఎన్నికల వేళకు అధ్యక్షుడిని మార్చి.. మోస్తరు సంఖ్యలో ఎమ్మెల్యే సీట్లు గెలుచుకుంది బీజేపీ. అదే అధ్యక్షుడు (కిషన్ రెడ్డి) లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసి కేంద్ర మంత్రి అయి కూడా ఏడెనిమిది నెలలు అవుతోంది. కానీ, ఇంకా రాష్ట్ర పదవిలో కొనసాగుతున్నారు. ఆరు నెలల కిందటే

మిగతా 2

## మేకిన్ ఇండియాతో పెద్దగా ఒరిగిందేమి లేదు

### లోక్ సభలో రాహుల్ హాట్ కామెంట్స్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని.. యూపీఏ, ఎన్డీఏ ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యకు సరైన పరిష్కారం చూపించలేరపోయాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. లోక్ సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడిన రాహుల్.. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల వారిని నిరాశ పరిచిందని విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగంలో కొత్త విషయాలు ఏమీ లేవని.. అది ప్రభుత్వ విజయాల జాబితా లాగా ఉందన్నారు. మేకిన్ ఇండియా గురించి ప్రస్తావిస్తూ.. ఉత్పత్తి ఆధారిత దేశంగా మనం విఫలమై చైనాకు అప్పగించామని ఆరోపించారు. మేకిన్ ఇండియా మంచి ఆలోచనే.. కానీ దానిని అమలు చేయడంలో ప్రధాని మోడీ విఫలమయ్యారని విమర్శలు గుప్పించారు. మేకిన్ ఇండియాతో పెద్దగా ఒరిగిందేమీ లేదని అన్నారు. రూ. 100 కోట్ల నుంచి కోటి రూపాయిలకు పడిపోయిన తెలుగు హీరో తయారీ రంగం 60 ఏళ్లలో కనిష్ట స్థాయిలో ఉందని రాహుల్ గాంధీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా గురించి ప్రస్తావిస్తూ.. ఆయన ఫోన్ చూపించి ఇది ఇండియాలో తయారు చేయబడిందని మనం చెబుతున్నప్పటికీ, దాని భాగాలు చైనా నుండి వచ్చాయని, దానిని ఇక్కడ అసెంబుల్ చేశామని అన్నారు. ప్రపంచం పూర్తిగా మారుతోందని ఆయన అన్నారు. మనం

మిగతా 2

### వివాదాల్లో చిక్కుకున్న
## సోనియా గాంధీ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత్రి, పార్లమెంటరీ పార్టీ చీఫ్ సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాక్షాత్తూ దేశ రాష్ట్రపతిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం వివాదాలకు కేంద్రబిందువు అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇదివరకు ఇచ్చిన ప్రసంగాన్ని ఉద్దేశించి సోనయా గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రపతిని పేద మహిళ అంటూ వివాదానికి తెర లేపారు. అధ్యక్షురాలు తన ప్రసంగం పాఠాన్ని చివరి వరకు కొనసాగించలేకపోయారని, అలసిపోయారని అన్నారు. పూర్ అంటూ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. రాష్ట్రపతి కార్యాలయం దీన్ని ఖండించింది. రాష్ట్రపతి పదవికి ఉన్న గౌరవానికి భంగం కలిగించేలా సోనియాగాంధీ చేసిన ఈ వ్యాఖ్యల చేశారని పేర్కొంది. అట్టడుగు వర్గాలు, రైతుల ప్రతినిధి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన అభ్యంతరాలు, ఆందోళనలను వ్యక్త పరిచారని తెలిపింది. పేదల అభ్యున్నతికి కట్టుబడి ఉన్న నిబద్ధత ఎప్పటికీ అలసిపోదు.. అని రాష్ట్రపతి కార్యాలయం వెల్లడించింది. ఈ వ్యాఖ్యల పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఘాటు విమర్శలు చేశారు. మొట్ట మొదటి గిరిజన మహిళా రాష్ట్రపతిని, ఓ సాధారణ మహిళలను ప్రత్యక్షంగా అవమానించడమేనంటూ మండిపడ్డారు. రాచరిక కుటుంబానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతిని బహిరంగంగా అగౌరవపరిచిందని వ్యాఖ్యానించారు. గిరిజన వర్గాల పట్ల పార్టీకి ఉన్న తన వ్యతిరేక భావజాలాన్ని సోనియా గాంధీ బయటపెట్టారని మోదీ ధ్వజమెత్తారు. ఆదివాసీలు, గిరిజనులు, పేదరికం నుంచి అత్యుత్తమ స్థానాలను అందుకున్న వాళ్లపై తనకు ఉన్న దీర్ఘకాల పక్షపాత వైఖరిని సోనియా గాంధీ బయటపెట్టుకున్నారని మండిపడ్డారు. గిరిజనుల ప్రయోజనాలను విస్మరించడం, ఆదివాసీ వీరులను గుర్తించడంలో విఫలం కావవడం, ఈ వర్గాల కోసం ఉద్దేశించిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉంది. గిరిజన హక్కుల

మిగతా 2


### కులాల కుంపటి: ఢిల్లీ ఎన్నికల వేళ..
## బీజేపీకి 'గోపీ' చిచ్చు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్నికలవి. గెలుపు గుర్రం ఎక్కడమే లక్ష్యంగా పెట్టుకుని కమల నాథు లు చమటోడుస్తున్న ఎన్నికలివి. తాము ఒకవైపు ప్రచారం చేస్తూనే.. మరోవైపు ఎన్డీయే కూటమి పార్టీల తరఫున ఆయా పార్టీల నేతలతోనూ ప్రచారాన్ని దుమ్మురేపుతున్న తరుణమిది. మంగళవారంతో ఎన్నికల ప్రచారం కూడా ముగియనుంది. బలమైన ఆమ్ ఆద్మీ పార్టీని మట్టి కరిపించి.. ఎట్టిపరిస్థితిలోనూ హస్తినను కైవసం చేసుకునేందుకు కమల నాథులు చేస్తున్న ప్రయత్నాలు ఇవి. ఇలాంటి కీలక సమయంలో బీజేపీ తరఫున ప్రచారం చేసిన కేరళకు చెందిన ఏకైక బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి కూడా అయిన మలయాళ హీరో సురేష్ గోపి.. వివాదాస్పద వ్యాఖ్యలతో బీజేపీ గ్రాఫ్‌ను మింగేసే ప్రయత్నం చేశారు. కేంద్రంలోని గిరిజన మంత్రి త్వ శాఖ విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీ యంగా బీజేపీకి సెగ పెంచాయి. ప్రతిపక్షాల నుంచి భారీ ఎత్తున పార్టీకి, అటు ఎంపీకి కూడా సెగ తగులు తోంది. ఆయనను రాజీనామా చేయించాలని కేరళకు చెందిన విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం కోసం వచ్చిన సురేష్ గోపి.. గిరిజన మంత్రి త్వ శాఖను కేవలం గిరిజన సామాజిక వర్గానికి చెందిన ఎంపీలకే కేటాయిస్తుండడాన్ని తప్పుబట్టారు. అగ్రవర్ణాలకు చెందిన బ్రాహ్మణ, లేదా నాయుడు సామాజిక వర్గాలకు ఈ శాఖను కేటాయించి.. మంత్రిని చేయడం

మిగతా 2

### చంద్రబాబు
## దొరికిపోయారా ?



### పవన్ తప్పించుకున్నారా ?

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజకీయ దురంధరుడిగా చంద్రబాబుకే పేరు. ఆయన రాజకీయాలను ఎవరూ సరిగ్గా అంచనా సైతం వేయలేరు. అపర చాణక్యుడు అనే బిరుదు ఆయనకు ఉంది. అలాంటి చంద్రబాబు ఢిల్లీ సాక్షిగా దొరికిపోయారా అన్న చర్చ అయితే సాగుతోంది. ఈ నెల 5న ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్నాయి. దేశ రాజధాని ప్రాంతం కావడంతో ఈ ఎన్నికలు దేశం మొత్తాన్ని ఆకర్షిస్తున్నాయి. ఇక చూస్తే ఇది కాంగ్రెస్ మీద రాజకీయ పోరాటం కాదు టీడీపీ మాదిరిగానే మరో ప్రాంతీయ పార్టీగా ఢిల్లీలో పట్టు సాధించిన ఆప్ మీద పోరాటం. ఆ పని బీజేపీ చేస్తోంది. ఆప్ ని దెబ్బ తీసి ఢిల్లీని దక్కించుకోవాలని చూస్తోంది. దాని కోసం సర్వ శక్తులను పెడుతోంది. ఇదిలా ఉంటే ఢిల్లీ ఎన్నికల ప్రచారం కోసం బీజేపీ ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోలేదు. బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు ముఖ్యమంత్రులను సైతం రప్పించి ప్రచారం వేడి పెంచింది. అంతే కాదు ఎన్డీయే మిత్రులను కూడా ప్రచారానికి ఆహ్వానించింది. ఆ విధంగా చూస్తే ఏపీ నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి కూడా బీజేపీ పెద్దల నుంచి ఆహ్వానాలు వెళ్లాయి. అయితే పవన్ ఈ ఎన్నికల ప్రచారానికి పోలేదు. కానీ చంద్రబాబు ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్ళి అరవింద్ కేజ్రీవాల్ కి వ్యతిరేకంగా పెద్ద గొంతు చేశారు. నేరుగా ఒకనాటి తన మిత్రుడిని ఆయన ఢీ కొట్టారు. నిజానికి చూస్తే ఆప్ తటస్థ పార్టీగా ఉంది. పైగా

మిగతా 2

### తీరికలేని దిగ్గజాలు
## తీరిక చేసుకున్న వేళ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** వారంతా క్షణం తీరిక లేని నాయకులు, నటులు. సామాన్యులకే కాదు.. అసామాన్యులకు కూడా.. పట్టుమని పదినిమిషాల కంటే కూడా సమయం కేటాయించలేనంగా బిజీగా గడిపే వారే వారంతా! అయితే.. వీరంద రని ఉండ చుట్టి.. మోసుకువచ్చినట్టు ముంబైలోని వాంఖడే స్టేడియం.. టీ–20 ఫైనల్స్‌కు తీసుకువ చ్చిం ది. ఐదు నిమిషాల సమయం కూడా చిక్కని వారంతా గంటల తరబడి.. స్టేడియంలో కూలబడి.. మ్యాచ్‌ను ఆసాంతం ఆనందంగా వీక్షించారు. ఇంగ్లండ్‌తో జరిగిన ఫైనల్‌లో భారత్ విజయం దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు అనేక మంది వచ్చినా.. వీరిలో తమకంటే ప్రత్యేకతే కాదు.. తమకంటూ.. అతి పెద్ద అభిమానులను సైతం నిర్మించుకున్నవారు కూడా ఈ జాబితాలో ఉండడం గమనార్హం. వారంతా ఒకే స్టేడియంలో కొలువు దీరి.. భారత

మిగతా 2

### టెంపుల్ టౌన్ తిరుపతి ప్రశాంతత, ప్రతిష్టను
## మంట గలుపుతున్న టీడీపీ

### అందుకే ఈ దారుణం: రోజా



**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల వేళ తిరుపతిలో అధికార తెలుగుదేశం పార్టీ, జనసేనకు చెందిన నాయ కులు, కార్యకర్తలు రెచ్చిపోయారు. వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లపై మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. వైసీపీ కార్పొరేటర్లు వెళ్తోన్న బస్సుపై రాళ్లతో దాడి చేశారు. వారిని బలవంతంగా ఎత్తుకెళ్లే ప్రయత్నం చేశారు. మేయర్ ఎన్నిక ఓటింగ్ కోసం ఎస్వీ యూనివర్సిటీకి వెళ్తోన్న సమయంలో కార్పొరేటర్ల బస్సుపై జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ దాడుల

మిగతా 2

### పులివెందులకు
## ఉప ఎన్నిక తప్పదా..?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌ను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. త్వరలోనే పులివెందుల నియోజకవర్గానికి ఉప ఎన్నిక రానుందని జోస్యం చెప్పారాయన. పులివెందుల ఎమ్మెల్యేగా జగన్ ఉన్నారని, ఆయన అసెంబ్లీ సమావేశాలకు రావడంలేదని రఘురామకృష్ణంరాజు గుర్తు చేశారు. ఓ ఎమ్మెల్యే ముందస్తు సెలవు కోరకుండా 60 రోజుల

మిగతా 2

### 'చైనా పనామా'
## ట్రంప్ తదుపరి పని అద్దే



**వాషింగ్టన్ :** మెక్సికో, కెనడా, చైనాలపై సుంకాల విధింపు అయిపోయింది..జన్మత: అమెరికా పౌరసత్వం రద్దయింది.. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలగడం పూర్తయింది.. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేతిలో మిగిలిన పని 'పనామా' కాల్వ. ఈ మేరకు ఆయన కార్యరంగంలోకి దిగారు. అంతేకాదు.. పనామా కాల్వను చైనా పరోక్షంగా నిర్వహిస్తోందని ఆరోపించారు. ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. అందుకే కాల్వను తిరిగి తీసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పాడు. బలగాల అవసరం లేకుండా త్వరలోనే శక్తిమంతమైన చర్య ఉంటుందని హెచ్చరించారు. ట్రంప్ ఎన్నికల ప్రచార సమయం నుంచే ఇరుగు పొరుగైన కెనడా, మెక్సికోలను హెచ్చరిస్తున్న సంగతి తెలిసిందే. సుంకాలు విధిస్తానని గట్టిగా హెచ్చరించారు. ఇక అధికారంలోకి వచ్చాక అదే పని చేస్తున్నారు. శనివారం కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు వేసేశారు. మిగిలింది 'పనామా కాల్వ'. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆదివారం పనామా అధ్యక్షుడు జోస్‌రౌల్ ములినోతో భేటీ అయ్యారు. పనామాపై చైనా జోక్యాన్ని, నియంత్రణను అడ్డుకోకుంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే, 'అమెరికా దురాక్రమణకు మేం భయపడం' అని పనామా అధ్యక్షుడు తెలిపారు. చర్చలకు సిద్ధమని ప్రకటించారు. అయితే, ట్రంప్ హెచ్చరికలతో కాస్త వెనక్కు తగ్గినట్లున్నారు. చైనా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ నుంచి వైదొలుగుతామని ప్రకటించారు. చైనాతో ఈ ఒప్పందాన్ని 2017లో చేసుకున్నారు. ఇకపై పునరుద్ధరించబోమని వెల్లడించారు. కాగా, పనామా కాల్వను నిర్మించింది అమెరికానే

మిగతా 2

## ఎమ్మెల్సీ అభ్యర్థి 'పేరాబత్తుల'ను అఖండ మెజార్టీతో గెలిపిద్దాం

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై దిశా నిర్దేశం చేసిన మంత్రి సుభాష్.. ముఖ్య అధితిగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 27న జరగనున్న ఉభయగోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. అందులో భాగంగా రామచంద్రపురంలో స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై జరిగిన అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి సుభాష్ తో పాటు ముఖ్య అధితిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి కూటమి ఐక్యతను మరోసారి సాటి చెప్పాలని పిలుపునిచ్చారు. రామచంద్రపురం నియోజకవర్గం భిన్న పరిస్థితులను కలిగి ఉందని, మంత్రి వాసంశెట్టి సుభాష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన రీతిగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను కూడా గెలిపించాలని కోరారు. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్ దగ్గర కెళ్ళి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## మోసపూరిత బడ్జెట్

నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి దేశప్రజల ముందు వంచనా శిల్ప విన్యాసాన్ని ప్రదర్శించింది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26వ ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో ప్రజలను మభ్య పరిచే మాటలే ఎక్కువ! వరుసగా ఎనిమిది సంవత్సరాలు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత దక్కించుకున్న నిర్మలా సీతారామన్ అన్ని బడ్జెట్‌లలోనూ సామాన్యులను విస్మరించారు. తాజా బడ్జెట్‌లోనూ అదే ఒరవడి కొనసాగించి, మహా సంపన్నుల పట్ల మహా విధేయతను ప్రదర్శించారు. దేశంలోని మౌలిక సమస్యలను పూర్తిగా మరచిపోయిన తాజా బడ్జెట్ కార్పొరేట్ల చుట్టూ ప్రదక్షిణ చేసింది. ప్రైవేటీకరణ, ఆశ్రిత పెట్టుబడిదారి విధానాలకు మరింతగా ఊతమిచ్చే ప్రతిపాదనలతో బడ్జెట్ పత్రాలు నిండిపోయాయి. ఆదాయపన్ను పరిమితిని 12 లక్షల రూపాయలకు పెంచడాన్ని కేంద్ర పాలకులు ఘనంగా చెప్పుకుంటున్నారు. అయితే, దీనివల్ల లబ్ధి పొందే ప్రజానీకం దేశ వ్యాప్తంగా ఒక్క శాతం కూడా లేరన్న విషయాన్ని వారు దాచిపెడుతున్నారు. పైగా కార్పొరేట్లకు ఇచ్చిన రాయితీలతో పోల్చుకుంటే ఇది సముద్రంలో నీటిబొట్టంత కూడా లేకపోవడం గమనార్హం. దశాబ్ధకాలంగా దేశంలో నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు ,అసమానతలు, పేదరికం భారీగా పెరిగాయి. పొదుపు రేట్లు నేల చూపులు చూస్తున్నాయి. ప్రభుత్వ పెట్టుబడులతో పాటు, ప్రైవేటు పెట్టుబడులు కూడా కొరతను ఎదుర్కొంటున్నాయి. ఉదారవాద విధానాల్లో భాగంగా ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను తెగనమ్ముతున్నా ఆర్థిక వ్యవస్థ నానాటికీ తీసికట్టుగానే మారుతోంది. ఈ కీలకమైన సమస్యలకు పరిష్కారం చూపడంలో కేంద్ర బడ్జెట్ పూర్తిగా విఫలమైంది. అదే సమయంలో జాతీయ దృక్పథం ఏమాత్రం లేకుండా సంకుచిత రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా బడ్జెట్ సాగింది. ఆంధ్రప్రదేశ్‌తో సహా దక్షిణాది రాష్ట్రాల ప్రస్తావనే బడ్జెట్‌లో కనపడకపోవడం, త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌కు పథకాల వరద పారించడం దీనికి నిదర్శనం. వందశాతం విదేశీపెట్టుబడులను అనుమతించడం బీమా రంగంలో విదేశీ గుత్తపెట్టుబడిదారి సంస్థల ఆధిపత్యానికి దారి తీయనుంది. మౌలిక వసతుల కల్పన పేరుతో రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వేల వంటి కీలక సదుపాయాలను కార్పొరేట్లకు అప్పగించనున్నారు. రానున్న ఐదేళ్లకాలంలో ఈ పిపిపి ప్రాజెక్టుల విలువ 10 లక్షల కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. అదే సమయంలో కీలకమైన వ్యవసాయ రంగానికి ఎటువంటి ఎటువంటి ఉపశమనమూ దక్కలేదు. రైతాంగం ఏళ్లతరబడి ఆందోళనలు చేస్తున్నా కనీస మద్దతు ధర అంశాన్ని పట్టించుకోలేదు. రుణ ఉపశమనంతో సహా ఇతర రాయితీలు లేవు.వంద జిల్లాలకు ప్రకటించిన ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజనను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించుకోవాల్సిఉంది. 2017 బడ్జెట్‌లో పేర్కొన్న విధంగానే ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మాటను మళ్లీ చెప్పారు. ఎరువులు, ఆహార,సబ్సిడీలు, పంటలబీమాకు కోతపడింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుకు నిధులు పెంచలేదు. కార్మికులు, యువత, మహిళలు, పిల్లలు, ఇతర అణగారిన వర్గాలను బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించారు. వీరందరి జీవనస్థితిగతులు మెరుగుపరచకుండా, కొనుగోలుశక్తి పెంచకుండా వృద్ధి లక్ష్యాలను సాధించడం, దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడం సాధ్యం కాదన్న ఆర్థికవేత్తల సూచనలను కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇక, ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం మరోసారి అన్యాయం చేసింది. విభజనతో కుదేలైన రాష్ట్రానికి ప్రత్యేకహోదా ప్రకటించే విషయాన్ని ఎప్పుడో పక్కనపెట్టేశారు. ఇతరత్రా విభజన హామీల అమలు అంశాన్ని



కూడా పట్టించుకోవడం లేదు. కీలకమైన రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు, విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించడం, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటి అంశాలు బడ్జెట్‌లో కనీసం ప్రస్తావనకు కూడా నోచుకోలేదు. ఉడప ఉక్కు పరిశ్రమది ఇదే దుస్థితి. ఈ తరహా నిర్లక్ష్యాన్ని బిజెపికి కొమ్ము కాస్తున్న టీడిపి, జనసేనలు సమర్థించుకోవచ్చు. ప్రధాన ప్రతిపక్షమైన వైసిపి నోరు విప్పకపోవచ్చు. కానీ, రాష్ట్ర ప్రజలు ఆగ్రహించకమానరు.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ఆట మొదలైంది !

కూడా కాంగ్రెస్ లో హడావుడి చేస్తున్నాయి. సిద్ధరామయ్యకు అనుకూలంగా ఉండే కొందరు మంత్రులు అయితే సిద్ధరామయ్య విషయంలో కాంగ్రెస్ అధినాయకత్వానికి ఫిర్యాదు చేయడానికి సిద్ధపడుతున్నారు. ఆయన ఉప ముఖ్యమంత్రిగా ఉండకుండా తమ శాఖలలో జోక్యం చేసుకుంటున్నారు అని వారు ఆరోపిస్తున్నారు. అంతటితో ఆగకుండా పీసీసీ చీఫ్ ఉప ముఖ్యమంత్రి ఒక్కరే సరిగ్గా నిర్వహించలేరని అందువల్ల ఆ పదవిని ఆయనకు కాకుండా వేరే వారికి ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నారు. ఇక డీకే అనుకూలురు ఒక వర్గంగా ఉంటే వ్యతిరేకులు మరో వర్గంగా ఉన్నారు. డీకే వ్యతిరేక వర్గానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పరోక్షంగా మద్దతు ఇస్తున్నారు అని కూడా ప్రచారం సాగుతోంది. వరసబెట్టి డీకే వ్యతిరేకులు జరుపుతున్న విందు రాజకీయాలకు సిద్ధరామయ్య మద్దతు ఉందని డీకే వర్గీయులు అనుమానిస్తున్నారు. మొత్తం మీద చూస్తే కాంగ్రెస్ లో సీఎం కుర్చీలాట మొదలైంది అని అంటున్నారు. ఇక దానితో పాటుగా పీసీసీ చీఫ్ పదవి విషయంలోనూ పోటీ స్టార్ట్ చేశారు. ఆ పదవి మీద సహకార మంత్రి రాజణ్ణ, మరో మంత్రి సతీష్ జార్జి హెూళీ కూడా కన్నేసి తమదైన శైలిలో పావులు కదుపుతున్నారు. ముందు పీసీసీ పీఠం అందుకుంటే వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కావచ్చు అన్నది వీరి ముందస్తు ఆలోచనగా చెబుతున్నారు. ఇక లేటెస్ట్ డెవలప్మెంట్ ఏంటి అంటే కర్ణాటకు తదుపరి సీఎం గా డీకే శివకుమార్ బాధ్యతలు చేపడతారని ఆయన వర్గీయుడు అయిన హెచ్ సీ బాలక్రిష్ణ సంచలన వ్యాఖ్యలను చేశారు. సిద్ధరామయ్యతో సరిసమానంగా డీకే పార్టీని అధికారంలోకి తీసుకుని రావడానికి తన వంతుగా ఎంతో కృషి చేశారు అని ఆయన గుర్తు చేస్తున్నారు. ఆయన ఆయన రామనగర్ జిల్లా చెన్నపట్నంలో నిర్వహించిన సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేసి పార్టీలో ప్రభుత్వంలో చిచ్చు రాజేశారు అని అంటున్నారు. అయితే దీని మీద డీకే మీద తాము ఫిర్యాదు చేయబోతున్నట్లుగా మంత్రి రాజణ్ణ ప్రకటించడం విశేషం. మరో వైపు ముఖ్యమంత్రి పదవి మీద డీకేకి పోటీగా మరి కొందరు తమ పేర్లను ముందు పెట్టి ప్రయత్నాలు చేసుకుంటున్నారు. పరమేశ్వర్, జార్జి హెూళీ, మహాదేవప్ప తదితర కాంగ్రెస్ నేతలు విందు సమావేశాలు ఏర్పాటు చేయడం వెనక సీఎం పీఠం మీద గురి ఉందని అంటున్నారు. ఈ తరహా విందు సమావేశాలలో ఒకదానికి సీఎం హెూదాలో సిద్ధరామయ్య కూడా హాజరై వారికి మద్దతుగా నిలవడం కర్ణాటక కాంగ్రెస్ రాజకీయాల్లో సరికొత్త మలుపు అంటున్నారు విందు సమావేశాలు నిర్వహించడంలో తప్పు ఏముందని ఆయన అంటున్నారు. ఇక డీకేకి వ్యతిరేకంగా దళిత సీఎం అన్న నినాదాన్ని కోరి వ్యతిరేక వర్గీయులు తీసుకుని వస్తున్నారు అని డీకే వర్గీయులు అంటున్నారు. మరో వైపు చూస్తే పర్యాటక శాఖ మంత్రి హెచ్ కే పాటిల్ కర్ణాటక తదుపరి సీఎం అని గదగలో ఇమ్మడి సిద్ధరామేశ్వరస్వామి జోస్యం చెప్పడంతో కర్ణాటక కాంగ్రెస్ రాజకీయాలు మరింత వేడెక్కాయి. కాంగ్రెస్ రాజకీయం ఇలా ఉంటే సిద్ధరాయ మీద ముడా కుంభకోణతో టార్గెట్ చేసిన ఆ రాష్ట్ర బీజేపీ ఇపుడు ఇరకాటంలో పడిపోయింది. ఈ కుంభకోణంలో సీఎం ఆయన కుటుంబ సభ్యుల పాత్ర లేదని లోకాయుక్త రిపోర్టు ఇవ్వడంతో కమలం ఖంగు తింది. ఇక కమల రాజకీయాలు సైతం కర్ణాటకలో ఏమంతా బాగా లేవు. మాజీ సీఎం యడ్యూరప్ప ఆయన వ్యతిరేక వర్గంగా సాగుతున్నాయి. కర్ణాటక బీజేపీ అధ్యక్ష పీఠం కాపాడుకునేందుకు బీవై విజయేంద్ర తన ప్రయత్నాలు చేస్తున్నారు. మరో వైపు యడ్యూరప్పను ఆయన అనుచరులను దూరం చేస్తే బీజేపీకి నష్టమని ఆయన వర్గీయుడు అయిన ఎంపీ రేణుకాచార్య అంటున్నారు. అలాగే జనతాదళ్ ఎస్ లో రాష్ట్ర అధ్యక్ష పదవి యువనేత నిఖిల్ గౌడకు జాతీయ అధ్యక్ష పదవిని కేంద్ర మంత్రి కుమారస్వామికి అప్పగించాలని ఆ పార్టీ అధినాయకుడు దేవేగౌడ ప్రయత్నాలు చూస్తున్నారు. మొత్తానికి కర్ణాటకలో అన్ని పార్టీలలో రాజకీయం రసకందాయంలో ఉంది.

## మంత్రి కాకముందే మెరుపులు

ప్రభుత్వం చేస్తున్న మేలును వివరించడంలోనూ.. వైసీపీ నేతలపై విరుచుకుపడడంలోనూ నాగబాబు తాజాగా మరోసారి చర్చకు వచ్చారు. పుంగనూరులో నిర్వహించిన జనసేన సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు దీనికి నిదర్శనంగా ఉన్నాయి. నిజానికి నాగబాబు.. పార్టీ తరఫున గత ఎన్నికలకు ముందు నుంచి కూడా బలమైన వాయిస్ వినిపిస్తున్నారు. తనదైన స్టయిల్‌లో సెటైర్లు వేయడంతోపాటు.. కీలక పాయింట్లను బయటకు తీసి వైసీపీని ఇరుకున పెట్టిన సంగతి కూడా తెలిసిందే. ఇక, తాజాగా నిర్వహించిన పుంగనూరు సభలో కూటమిపై కొన్నాళ్లుగా వైసీపీ చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టారు. ఏడు మాసాల కాలంలో కూటమి ప్రభుత్వం ఏం చేసిందో కూడా ఆయన వివరించారు. పింఛన్ల నుంచి విశాఖ స్టీల్ ప్లాంటుకు నిధులు రాబట్టే వరకు.. కూటమి సర్కారు కృషిని ఆయన వివరించారు. అదేవిధంగా డీఎస్సీ ప్రకటన, రహదారుల నిర్మాణం వంటివాటిని ప్రస్తావించారు. తద్వారా కూటమి ఏడు మాసాల్లో సాధించిన రికార్డులు, చేసిన పనులను నాగబాబు వివరించినట్టు అయింది. ఇక, ఇదేసమ యంలో వైసీపీ నేతలపై నిప్పులు చెరిగారు. సహజంగానే పుంగనూరులో సభ కాబట్టి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై విమర్శలు చేయడం ఖాయం. కానీ, నియోజకవర్గానికి సంబంధం లేని నాయకులపైనా నాగబాబు.. కామెంట్లు చేశారు. అక్రమాలు అవినీతిపై దృష్టి పెట్టామని.. వైసీపీనాయకులు తప్పించుకోలేరని.. జగన్ సహా .. అందరికీ జైలు బాట తప్పదని చెప్పుకొచ్చారు. త్వరలోనే మాజీ మంత్రుల సంగతి తేల్చేస్తామని కూడా నాగబాబు వెల్లడించారు. ఈ పరిణామాలతో మంత్రి కాకుండానే నాగబాబు కూటమి సర్కారుకు దన్నుగా మారారని జనసేన నాయకులు చెబుతున్నారు. ఇక, ఆయన మంత్రి అయితే.. తిరుగు ఉండదని, బలమైన గళం తోడైనట్టేనని భావిస్తున్నారు. ప్రభుత్వానికి ఇప్పుడు కావాల్సిం ది.. చేసింది చెప్పుకొనే నాయకులు, ప్రజల్లోకి వెళ్లే నాయకులు. ఇదే విషయాన్ని చంద్రబాబు సైతం పదే పదే చెబుతున్నారు. కానీ, కొందరే ఆయన చెప్పినట్టు చేస్తున్నారు. ఇలాంటి సమయంలో పుంగనూరు సభ ద్వారా.. నాగబాబు మెరుపులు మెరిపిం చి.. పెద్ద ఎత్తున తన ఉనికి చాటుకున్నట్టు అయిందని మంత్రి వర్గంలో ఆయనకు మేలైన మర్యాద కూడా దక్కనుందని జనసేన నాయకులు అంచనా వేస్తున్నారు.

## తెలంగాణలో బీజేపీకి కొత్త చీఫ్

తెలంగాణ బీజేపీకి కొత్త చీఫ్ అని ప్రచారం జరిగినా.. ఏదీ కొలిక్కిరాలేదు. మళ్లీ ఇప్పుడు సందడి మొదలైంది. చడీచప్పుడు లేకుండా సోమవారం ఒకేసారి తెలంగాణలోని 27 జిల్లాలకు అధ్యక్షుడిని ప్రకటించేసింది బీజేపీ. ఇప్పుడు ఇక రాష్ట్ర అధ్యక్ష పదవి భర్తీనే మిగిలింది. ఈ క్రమంలో ఇప్పటికే పలు పేర్లు గట్టిగా వినిపించాయి. తాజాగా వీటికి మరికొన్ని తోడయ్యాయి. తెలంగాణ కమల దళపతి నియామకం ఈ నెల 15నాటికి పూర్తి అవుతుందని బీజేపీ వర్గాలు చెబుతుండగా కొత్త అధ్యక్షుడు ఎవరో? అనే సందిగ్ధం నెలకొంది. ఈటలనా? సంజయా? అర్వింద్‌దా? కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో పాటు ఎంపీలు ధర్మపురి అర్వింద్ (నిజామాబాద్), ఈటల రాజేందర్ (మల్కాజిగిరి)ల పేర్లు తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో మొన్నటివరకు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరు కూడా బయటకు వచ్చింది. అయితే, అధ్యక్ష పదవి విషయంలో గతంలో పార్టీలో పాత, కొత్త అనే విభేదాలు వచ్చాయి. దీంతో అధిష్ఠానం మధ్యేమార్గం అన్వేషించింది. అధ్యక్ష పదవి కోసం తెరపైకి కొత్తపేర్లు వచ్చాయి. టి బీజేపీ చీఫ్ గా ఆర్ఎస్ఎస్ మద్దతు ఉన్న మురళీధర్ రావుకు తోడు సీనియర్ నాయకురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేర్లు వినిపిస్తున్నాయి. అయితే, ఇద్దరూ ఓసీలే. వీరిలో ఒకరికి అధ్యక్ష పదవి ఇస్తే బీసీ నేతను వర్కింగ్ ప్రెసిడెంట్ చేసే చాన్స్ ఉందని సమాచారం. కాగా, బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఉన్నారు. ఇప్పుడు అధ్యక్ష పదవిని వెలమ అయిన మురళీధర్ రావు కు ఇచ్చినా, రెడ్డి అయిన డీకే అరుణకు ఇచ్చినా.. బీసీల నుంచి వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉందని బీజేపీ నాయకత్వం ఆలోచిస్తోంది. కాంగ్రెస్ తరహాలో.. తెలంగాణ కాంగ్రెస్ లో నాయకత్వ పోరును తీర్చేందుకు గతంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని తెరపైకి తెచ్చారు. ఇప్పుడు బీజేపీలోనూ బీసీలకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అది కూడా ఈటల లేదా అర్వింద్ లలో ఒకరికి ఇస్తారని చెబుతున్నారు. బీసీ నేతకు అధ్యక్ష పదవి దక్కితే వర్కింగ్ ప్రెసిడెంట్ ఎవరూ ఉండరని బీజేపీ వర్గాలు తెలిపాయి.

## బీజేపీకి 'గోపీ' చిచ్చు

ద్వారా.. గిరిజనులకు న్యా యం జరుగుతుందని చెప్పారు. ఇప్పటి వరకు గిరిజనులకు మంత్రులుగా ఉన్న వారు ఏమీ చేయలేదని.. అందుకే గిరిజనులు వెనుకబడిపోయారన్న అర్థం వచ్చేలా కామెంట్లు చేశారు. అయితే.. గోపి ఏ ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేసినా.. కీలకమైన ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారిని ఉద్దే శించి ఆయన వ్యాఖ్యానించడంతో ఒక్కసారిగా రాజకీయాలు రాజుకున్నాయి. బీజేపీ మనసులో మాటనే గోపి చెప్పారంటూ. కాంగ్రెస్ నాయకులు నిప్పులు చెరిగారు. మరోవైపు కేరళకు చెందిన మరికొందరు సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులు.. ఇది గిరిజనులను అవమానించడమేనని.. ఆయనను తక్షణం పదవి నుంచి దించేయాలని డిమాండ్లు తెరమీదికి వచ్చాయి. మరి ఈ వివాదంపై బీజేపీ ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి.

## తీరిక చేసుకున్న వేళ

ఆడగాళ్ల ప్రతిభను ఆసాంతం వీక్షించారు. వీరిలో ప్రపంచ ప్రఖ్యాత ఐటీ దిగ్గజ సంస్థ.. ఇన్ఫోసిస్ అధినేత నారాయణ మూర్తి, ఆయన అల్లుడు, బ్రిటన్ మాజీ ప్రధాని రుషి సునాక్ వంటివారు ఉన్నారు. వీరి రేంజ్ ఏమిటో అందరికీ తెలిసిందే. ఇలానే.. బాలీవుడ్ దిగ్గజ నటుడు.. సూపర్ స్టార్ అబితాబ్ బచ్చన్ సహా.. ఆయన కుమారుడు .. అభిషేక్ బచ్చన్ కూడా టీ-20 ఫైనల్ మ్యాచ్‌ను పక్కపక్కన కూర్చుని ఆశాంతం ఆస్వాదించారు. అదేవిధంగా భారత దిగ్గజ పారిశ్రామిక వేత్త ముఖేష్ అంబానీ కూడా.. వాంఖడేలో ప్రత్యేక దర్శనం ఇచ్చారు. భారత బౌలర్ల ధాటికి వీరంతా సాధారణ ప్రేక్షకుల మాదిరిగా కరతాళ ధ్వనులు చేస్తూ.. పరవశించారు. నిత్యం బిజీ షెడ్యూల్ తో క్షణం తీరిక లేకుండా ఉండే వీరంతా.. ఇలా హ్యాపీగా కనిపించడం ఒక విధంగా ఎనిమిదో వింతేనని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక పరిణామాలు మారుతున్నాయి. భారత ప్రభుత్వం ఒక రోజు ముందే.. బడ్జట్‌ను ప్రవేశ పెట్టింది. మరోవైపు అమెరికా తీసుకునే నిర్ణయాలు ఆసక్తిగా మారాయి. ఈ నేపథ్యంలో ప్రపంచం తీరును అంచనా వేసేందుకు వీరికి.. కొంత సమయం కావాలి. ఇదే సమయంలో టీ-20 ఫైనల్ మ్యాచ్. పైగా.. భారత్-ఇంగ్లండ్ వంటి దిగ్గజ క్రీడాకారుల సమరం.. వీటికి తోడు.. సండే. ఈ మొత్తం కలిసి వచ్చి.. దిగ్గజ నటులు, పారిశ్రామిక వేత్తలు, నాయకులు ఒకే వేదికపై దర్శనమిచ్చారన్న మాట!!

## మేకిన్ ఇండియాతో పెద్దగా ఒరిగిందేమి లేదు

పెట్రోలియం నుంచి బ్యాటరీలు,అణుశక్తి వైపు వెళ్తున్నామని, అంతా మారుతోందన్నారు. ప్రపంచంలో జరుగుతున్న మార్పుల గురించి ప్రభుత్వానికి తెలియదని రాహుల్ గాంధీ అన్నారు. మనం ప్రభుత్వ పాఠశాల స్థాయి నుండే బ్యాటరీలు, ఇంజిన్ల గురించి బోధించడం ప్రారంభించాలని సూచించారు. తయారీ రంగంలో చైనా మనకంటే 10 సంవత్సరాలు ముందుందన్నారు. చాలా సంస్థలు ఉత్పత్తులను పెంచడానికి ప్రయత్నం చేశాయని, కానీ తయారీ అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోలేకపోయాయని అన్నారు. సామాజిక అశాంతి కూడా పెరిగిందని.. దీనిపై మోడీ సర్కార్ సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఉత్పత్తిలో చైనా మనకంటే ముందుందని రాహుల్ గాంధీ అన్నారు. ఇక్కడ కుల వ్యవస్థ బాగానే ఉందన్నారు. ఉత్పత్తి విప్లవంపై భారత్- అమెరికా మధ్య సహకారాన్ని సమర్థిస్తూనే.. అమెరికాలో ఉత్పత్తి మనం లేకుండా సాధ్యం కాదని కూడా ఆయన అన్నారు. భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కుల గణన గురించి ప్రస్తావించిన ఆయన.. తెలంగాణలో 90 శాతం మంది ఎస్సీ-ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలే ఉన్నారని అన్నారు. దేశంలో ఓబీసీ జనాభా 50 శాతం కంటే తక్కువ కాదని పేర్కొన్నారు. తొక్కిసలాట ఘటనపై చర్చకు విపక్షాల పట్టు ఇవాళ లోక్ సభ ప్రారంభం కాగానే మహాకుంభమేళాలో జరిగిన తొక్కిసలాటపై విపక్షాలు చర్చకు పట్టుబట్టాయి. ఈ ఘటనపై కేంద్ర సర్కారు సమాధానం చెప్పాలని, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాజీనామా చేయాలని విపక్ష ఎంపీలు వెల్ లోకి దూసుకెళ్లారు. తొక్కిసలాటలో మరణించిన వారి పేర్లను బయటపెట్టాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్ష ఎంపీలు నినాదాలు చేయగా.. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మండిపడ్డారు.

## దొరికిపోయారా ?

2018లో బీజేపీతో విభేదించి ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన టీడీపీకి మద్దతుగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఉన్నారు. అంతే కాదు ఆయన 2019 ఎన్నికల్లో టీడీపీకి మద్దతుగా ప్రచారం చేసి పెట్టారు. అలాంటి కేజ్రీవాల్ కి వ్యతిరేకంగా చంద్రబాబు ప్రచారం చేయడం పట్ల ఒక వైపు చర్చ సాగుతోంది. మరో వైపు చూస్తే కేజ్రీవాల్ కి దేశవ్యాప్తంగా బలమైన వర్గాలు మద్దతుగా ఉన్నాయి. ఉన్నత మధ్యతరగతి వర్గాలే ఆప్ కి భారీ ఓటు బ్యాంక్. అలాగే విద్యావంతులు మేధావులు కూడా ఆ పార్టీని సపోర్టు చేస్తారు. బీజేపీకి 'గోపీ' చిచ్చు ఏపీలో కూడా వారి సంఖ్య గణనీయంగా ఉంది. వారంతా టీడీపీకి కూడా అనుకూల వర్గాలే. అటువంటిది ఈ లెక్కలు ఏవీ చూసుకోకుండా కేవలం మిత్ర పక్షం బీజేపీ కోరింది అన్న కారణంతోనే చంద్రబాబు ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేశారు అని అంటున్నారు. వ్యూహాత్మకంగా ఇది పొరపాటుగానూ విశ్లేషిస్తున్న వారు ఉన్నారు. బాబు ఈ విధంగా చేయడాన్ని ఏపీలోని తటస్థ ఓటర్లు ఎవరూ మెచ్చడం లేదని అంటున్నారు. బాబు ఈ రకమైన నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయా వర్గాలు హర్షం వ్యక్తం చేయడం లేదు అని అంటున్నారు. ఇక చంద్రబాబు తన ఎన్నికల ప్రచారంలో ఆప్ మీద కేజ్రీవాల్ మీద ధాటీగా విమర్శలు గుప్పించారు. అది కూడా చర్చనీయాంశం అవుతోంది. ఆయన ఏపీ మాజీ సీఎం జగన్ తో కేజ్రీవాల్ ని పోలుస్తూ చేసిన విమర్శలు కూడా చర్చకు దారి తీస్తున్నాయి. విశాఖలో జగన్ రుషికొండ ప్యాలెస్‌తో జగన్ నిర్మించినట్లే కేజ్రీవాల్ ప్రజల సొమ్ముతో శేషమహల్ అనే ప్యాలెస్‌ను నిర్మించుకున్నారని చంద్రబాబు తీవ్ర విమర్శలే చేశారు. అంతే కాదు ఏపీ ప్రజలు తమ డబ్బును వృథా చేసినందుకు జగన్ కి ఎలాంటి ఫలితం దకిందో కేజ్రీవాల్ సర్కార్‌కి అలాంటి ఫలితం దక్కాలని ఆయన అక్కడి ప్రజలకు పిలుపు ఇచ్చారు. ప్రస్తుతం ఢిల్లీలో పరిస్థితులు తనకు 1995 నాటి హైదరాబాద్ పరిస్థితులను గుర్తుకు తెస్తున్నాయని కూడా బాబు హాట్ కామెంట్స్ చేశారు. అంటే ఆప్ వల్ల ఢిల్లీలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన చెప్పారన్న మాట. అయితే బీజేపీ కోసం చంద్రబాబు కేజ్రీవాల్ మీద ఈ తరహా ఘాటు విమర్శలు చేయడాన్ని చాల మంది చర్చినుకుంటున్నారు. నిజానికి బాబు ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్ళకుండా ఉండాల్సింది అని కూడా టీడీపీని అభిమానించే వర్గాలు అంటున్న మాటగా ఉంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ విషయంలో బీజేపీ ఆహ్వానాన్ని సున్నితంగా తెలివిగా పక్కన పెట్టేశారని గుర్తు చేసుకుంటున్నారు. మరి రాజకీయ అనివార్యతలు ఎన్ని ఉన్నా కూడా బాబు లాంటి రాజకీయ చాణక్యుడు కేజ్రీవాల్ కి ఎదురు నిలిచి తప్పులో కాలేశారా అన్నది కూడా చర్చగా ఉంది. మొత్తానికి పవన్ ఎన్నికల ప్రచారానికి వెళ్ళకపోవడం బాబు వెళ్ళడం మీద తీవ్ర స్థాయిలో చర్చ సాగుతోంది. మరి ఎవరు చేసిన పని మంచిది అన్నది ఢిల్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడించవచ్చు అని అంటున్నారు.

## మంట గలుపుతున్న టీడీపీ

పాల్పడినట్లు చెబుతున్నారు. రాళ్లు విసరడంతో బస్సు అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఆ సమయంలో కొందరు నాయకులు వైసీపీ కార్పొరేటర్లను అపహరించడానికీ ప్రయత్నించినట్లు వైసీపీ విమర్శిస్తోంది. బస్సుపై దాడి చేసిన వ్యక్తిని తెలుగుదేశం పార్టీకి చెందిన శంకర్ యాదవ్‌గా గుర్తించినట్లు తిరుపతి వైఎస్ఆర్సీపీ నాయకులు తేల్చి చెబుతున్నారు. శంకర్ యాదవ్ బస్సు అద్దాలను ధ్వంసం చేశాడని ఆరోపించారు. అక్కడే ఉన్న వైఎస్ఆర్సీపీ మహిళా కార్యకర్తలతోనూ అతను అనుచితంగా వ్యవహరించాడంటూ విమర్శించారు. ఈ ఘటన పట్ల అటు ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నాయకురాలు, మాజీ మంత్రి ఆర్ కే రోజా ఘాటుగా స్పందించారు. ఈ దాడులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. బాధ్యత వహించాలంటూ డిమాండ్ చేశారు. తిరుపతి పరువు, ప్రతిష్ట, ప్రశాంతతను మంటగలపడమే లక్ష్యంగా చంద్రబాబు పని చేస్తోన్నారంటూ రోజా ఆరోపించారు. గతంలో తిరుమల లడ్డూ మొదలుకుని టోకెన్ కౌంటర్ల వద్ద తొక్కిసలాటలో ఆరుమంది మరణించడం, ఇప్పుడు డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో కార్పొరేటర్లు, మేయర్, దళిత ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తిపై దాడులు చేయడం వరకు జరిగిన ఉదంతాలు దీనికి నిదర్శనమని అన్నారు. %=వఞశీఎవవఅంవం ఖీశీతీ ˉశీబ% "తిరుమలలో టీటీడీ ఛైర్మన్, ఈఓ చేసిన సంయుక్త తనిఖీల్లో..!!" %ూశీషవతీవం దీఎ% ఒకవైపు వైసీపీ నాయకులు తమకు అక్కర్లేదంటూ మంత్రి నారా లోకేష్ చెబుతూ.. అదే వైసీపీ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ పదవి కోసం దాడులు చేయిస్తోన్నాడంటూ నిప్పులు చెరిగారు. కార్పొరేటర్లను బూతులు తిట్టారని, వాళ్లను రాళ్లతో కొట్టారంటూ రోజా ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ కూడా పోలీసులు చూస్తోండగానే జరిగాయని అన్నారు. జనసేనకు చెందిన తిరుపతి ఎమ్మెల్యే ఇంతగా దిగజారిపోయి తమ పార్టీ కార్పొరేటర్ల కిడ్నాప్‌కు పాల్పడుతున్నాడో ఒక్కసారి గమనించాలంటూ పవన్ కల్యాణ్‌కు రోజా హితవు పలికారు. ఒక డిప్యూటీ మేయర్ పదవి కోసం తిరుపతిలో ఇంతగా దౌర్జన్యానికి పాల్పడటం చూస్తోంటే కూటమిది ఈవీఎంల ప్రభుత్వం అని మరోసారి రుజువైందని అన్నారు. %శీబ ఘిఎూశ్రీంశీ ూఱఎవ% "టీటీడీ అన్ని విభాగాల ఉద్యోగులతో ఈఓ సమావేశం: శ్రీవారి భక్తులకు.." జనం ఓట్లతో గెలిచివుంటే అదే జనాన్ని భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించి ఉండేవాళ్లు కాదని రోజా చెప్పారు. తిరుపతి మేయర్‌ను టీడీపీ, జనసేన నాయకులు ఏ రకంగా అవమానాలకు గురి చేస్తోన్నారో.. ఆమెపై దాడి చేస్తోన్నారో ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈవీఎం ద్వారా గెలవడం వల్లే ఎన్నికల్లో ప్రజలు ఓట్లేస్తారనే నమ్మకం లేదని చెప్పారు.

## ఉప ఎన్నిక తప్పదా..?

పాటు అసెంబ్లీకి రాకుండా ఉంటే... ఆ ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడుతుందని రఘురామ చెప్పుకొచ్చారు. ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు జగన్ రాకపోతే పులివెందుల నియోజకవర్గానికి ఉప ఎన్నిక రావడం తథ్యమని ఆయన అన్నారు. జగన్ అలా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే అనర్హత వర్తిస్తుందని.. పులివెందులకు ఉపఎన్నిక వస్తుందంటూ రఘురామ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ అసెంబ్లీకి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. జగన్ అసెంబ్లీకి రావాలని రఘురామకృష్ణంరాజు సూచించారు. జగన్ అసెంబ్లీకి వచ్చి తన అభిప్రాయాలను వెల్లడించాలని రఘురామ కోరారు. అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలను లేవనెత్తటం ఎమ్మెల్యేగా జగన్ బాధ్యతని ఆయన చెప్పారు. వైసీపీకి ప్రతిపక్ష హెూదా స్పీకర్, మంత్రులు, ముఖ్యమంత్రులు ఇచ్చేదా కాదని, ప్రజలు ఇవ్వాలని, వారు ఇవ్వనప్పుడు జగన్ ప్రతిపక్ష హెూదా ఎలా అడుగుతారని రఘురామకృష్ణంరాజు ప్రశ్నించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి 'పేరాబత్తుల'ను అఖండ మెజార్టీతో గెలిపిద్దాం

వివరిస్తూ కూటమి అభ్యర్థికి ఓటు వేసేలా కృషి చేయాలన్నారు. అలానే ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ మాట్లాడుతూ, చదువుకున్న విద్యావంతులంతా కూటమి పక్షాన ఉన్నారని,గత సార్వత్రిక ఎన్నికల్లో విద్యావంతులే కూటమి ప్రభుత్వ పక్షాన నిలబడి విజయం అందించారన్నారు. ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని ఇబ్బందులను అధిగమించి సుపరిపాలన దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో సుమారుగా 9780 మంది పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకున్నారని,వీరిలో సుమారు 2500 మంది ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నారన్నారు. వీరందరిని సమన్వయపరుస్తూ ప్రతి ఓటరు ఓటుహక్కు వినియోగించేలా ఫోన్ ద్వారా,నేరుగా కలిసి కృషి చేస్తున్నామన్నారు. ఈ నెల 5వ తేదీ వరకు ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉన్నందున మరిన్ని ఓట్ల నమోదుకు కృషి చేయాలని కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు పంపిణీ,ఏడు మాసాల కాలంలో రాష్ట్రానికి సుమారు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని,వీటి ద్వారా 5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి కుంటుపడిందని, స్వర్ణాంధ్ర సృష్టికర్త, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ ల కృషితో రాష్ట్రం పురోభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఈ ఎన్నికలు కూటమి ఐక్యతకు నిదర్శనంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి టిడిపి పట్టణ అధ్యక్షులు కడియాల రాఘవన్ అధ్యక్షత వహించగా, ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు,కూటమి నాయకులు,మంత్రి సుభాష్ తండ్రి సత్యం తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజవర్గంలోని కూటమి నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ

పట్ల ఉదాసీనంగా వ్యవహరించిన ట్రాక్ రికార్డ్‌కు- తాజాగా ద్రౌపది ముర్ముపై సోనియా చేసిన వ్యాఖ్యలు అద్దం పట్టినట్టయిందనే విమర్శలు ఉన్నాయి. గత ఏడాది జులైలో కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి కూడా ద్రౌపది ముర్ముపై ఇలాంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. ఆమెను రాష్ట్రపత్నిగా సంబోధించారు. రాష్ట్రపతి హెూదాను అవమానించారు. ఆయన వ్యాఖ్యలు.. పార్టీ భూస్వామ్య, జాత్యహంకార దృక్పథాన్ని బహిర్గతం చేశాయంటూ అప్పట్లో విమర్శలు తలెత్తాయి. రాష్ట్రపతి ఇతర ఆధిపత్య కుటుంబం నుంచి వచ్చినట్లయితే కాంగ్రెస్ ఇలాంటి అగౌరవ వ్యాఖ్యలు చేసి ఉండేదా? అనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. ఓ గిరిజన మహిళ.. దేశంలో అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అధిష్ఠించడాన్ని కాంగ్రెస్ ఎప్పటికీ అంగీకరించదనే అభిప్రాయాలను కలిగించినట్టయింది.

## ట్రంప్ తదుపరి పని అదే

అందుకే అంతంగా పట్టుబడుతోంది. 1914లో కట్టింది. పనామా దేశంతో జరిగిన ఒప్పందం మేరకు 1999 డిసెంబరులో పనామాకు ఇచ్చేసింది. కానీ, తమ దేశ వాణిజ్య, నౌకా దళం నుంచి పనామా భారీగా ఫీజులు వసూలు చేస్తోందని.. వీటిని తగ్గించాలని ట్రంప్ కోరుతున్నారు. లేకుంటే పనామా కాలువను తిరిగి వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. ఇది వివాదం రాజేసింది.

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం/ ఫిబ్రవరి/4వ/2025


www.viswamvoice.com

### నరేంద్రపురంలో
## వైఎస్ఆర్సిపికి భారీ షాక్

**బత్తుల ఆధ్వర్యంలో పలువురు జనసేన పార్టీకి**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం మండలం నరేంద్రపురం గ్రామంలో పలువురు వైసిపికి గుడ్ బై చెప్పి రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కండువా వేసుకున్నారు. సోమవారం రాజానగరం నియోజకవర్గంలో రాజానగరం మండలం నరేంద్రపురం, సీతానగరం మండలం వెదుళ్ళపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున వైసిపికి స్వస్తి చెప్పి, బత్తుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ కండువా వేసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషి, నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు బత్తుల అహర్నిశలు శ్రమిస్తున్నారని దీంతో జనసేన పార్టీలోకి రావడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో వడ్డీ చిన్న, యువజన నాయకులు వడ్డీ నాయుడు,నరేంద్రపురం గ్రామకమిటీ అధ్యక్షులు ప్రగడ నాగేశ్వరరావు,(నాగు) వెన్నెటి శివ ప్రసాద్, కాకర వీరభద్రరావు, గంగుమళ్ల గంగరాజు,పిల్లా వీరన్నబాబు, నంద్యాల వీరభద్రరావు, మందవరపు బద్రి,చాట్ల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ శాఖ వారి
## జాబ్ మేళాకు విశేష స్పందన

**జాబ్ మేళా లో పాల్గొన్న 105 మంది యువతీ యువకులు**
**చింతూరు ఏ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమం**




**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ శాఖ వారు నిర్వహిస్తున్న ప్రేరణ కార్యక్రమం లో భాగంగా చింతూరు పోలీస్ వారు సోమవారం జాబ్ మేళా నిర్వహించారు.జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల తో చింతూరు సబ్ డివిజన్ ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.చింతూరు ఏపీ ఆర్ పాఠశాల ప్రాంగణమునందు ప్రేరణ( జాబ్ మేళా ) ప్రోగ్రాం చింతూరు సబ్ డివిజన్ పోలీసు నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళా నందు ఎన్నో సోర్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ ఉన్నికృష్ణన్ మరియు హెచ్ఆర్ ప్రవీణ్ కుమార్, వారి సిబ్బందితో హాజరై, వివిధ కంపెనీలకు ఎంప్లాయ్ రిక్రూట్మెంట్ నిర్వహించగా చింతూరు సబ్ డివిజన్ వివిధ గ్రామాల నుండి అభ్యర్థులు సుమారు 105 మంది హాజరవడం జరిగింది. మారుమూల గ్రామాల నుండి ప్రభుత్వ స్కూల్స్,కాలేజీ నందు చదువుకుని, అవగాహనలేమి, సరైన మార్గదర్శకత్వం లోపించుటవలన ,నిరుద్యోగిగా ఉండరాదని, అలాంటి వారికి పోలీస్ తరపున మార్గదర్శకం కలిగించి ,గ్రామీణ ప్రాంత విద్యావంతులను ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని దృఢ సంకల్పంతో ప్రేరణ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ తెల్లం దుర్గాప్రసాద్ , ఎటపాక సీఐ ఎం కన్నప్ప రాజు, చింతూరు ఎస్సై పి. రమేష్, మోతుగూడెం ఎస్సై కే. శివ నారాయణ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## మిర్తిపాడు దాడి ఘటన దోషులను కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖకును ఆదేశించిన ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామంలో జరిగిన దాడి ఘటనలో గాయాలపాలైన భాదిత కుటుంబాలను రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఘటనపై ఆరా తీసి ఈ దాడి వెనుక ఉన్న దోషులను వెంటనే అదుపులోకి తీసుకుని వారిని కఠినంగా శిక్షించాలని పోలీస్ యంత్రాగాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మంత్రి కొల్లుకు బీసీమత్స్యకార నేత
## రట్టి అప్పన్న అభినందనలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను విజయవాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర మత్స్యకారుల సమాఖ్య అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాష్ట్ర వెనకబడిన తరగతుల సంఘం అధ్యక్షుడు రట్టిఅప్పన్నమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రట్టి అప్పన్న బీసీల, మత్స్యకారుల సమస్యలపై మంత్రికి వినతిపత్రాలు సమర్పించారు. దీనికి స్పందించిన మంత్రి కొల్లు రవీంద్రమాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ముందుచూపుతో సంక్షేమం,అభివృద్ధి,ఉపాధి అవకాశాలను అందించారని పేర్కొన్నారు. బిసిలకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని చెప్పారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయం తో ఉందని, అన్ని హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి మత్స్యకారుడు మెరుగైన జీవనోపాధి పొందాలని, చదువుతోపాటు ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి మత్స్యకార కుటుంబాలకు సంక్షేమం, అభివృద్ధి,ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పించడం జరుగుతుందని మంత్రి అన్నారు. రట్టి అప్పన్న మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

### పేరాబత్తుల రాజశేఖరాన్ని
## అఖండ మెజార్టీతో గెలిపించండి

**నిరుద్యోగుల సమస్యలనూల ప్రభుత్వం దృష్టికి పరిష్కరిస్తారని హామీ**
**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు**
**11వ డివిజన్‌లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి ఓట్లు వేసి అఖండ మెజార్టీతో విజయం చేకూర్చాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా స్థానిక 11వ డివిజన్‌లో పరిశీలకులు బోళ్ల వెంకట కృష్ణ ప్రసాద్, కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, అత్తి సత్యనారాయణ, వర్రే శ్రీనివాసరావు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, వై శ్రీను, పిక్కి నాగేంద్ర, యెనుముల రంగబాబు, కురగంటి సతీష్ తదితర నాయకులతో కలిసి డివిజన్ ఇన్‌ఛార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సదరు డివిజన్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి తమ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి ఓట్లు వేసి గెలుపించాలని కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజశేఖరానికి ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రుల ప్రయోజనాలను కాపాడుతారన్నారు. నిరుద్యోగుల సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఏడేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లింపులు, వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. 2023లో టీడీపీ గెలిచిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేశాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేసి రాజశేఖరానికి విజయం చేకూర్చాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో పార్టీ సింబల్ ఉండదని.. క్రమ సంఖ్యలో నెంబర్లు ఉండి పేర్లు మాత్రమే ఉంటాయని... కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం పేరు ఎదురుగా ఉన్న గడిలో 1వ నెంబర్ వేసి ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని ఓటర్లను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుడు డేవిడ్ రాజు
## సేవలు మరువలేనివి

**ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత డేవిడ్ రాజు పదవి విరమణ ఘన సన్మానం**
**ఎల్ షద్దయ్ ప్రేయర్ హౌస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎందరో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు వెళ్లేందుకు తీర్చిదిద్దెన ఉత్తమ ఉపాధ్యాయుడు డేవిడ్ రాజు సేవలు మరువలేనివని ఆయన ఆధ్యాత్మిక సేవలో కూడా ముందుండి నడిపిస్తున్నారని వక్తలు కొనియాడారు.డేవిడ్ రాజు పదవి విరమణ సందర్భంగా రాజమహేంద్రవరం కొంతమూరు గ్రామంలో ఎల్షద్దయ్ ప్రేయర్ హౌస్ సభ్యుల ఆధ్వర్యంలో ఆయనకు సత్కార సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డేవిడ్ రాజు అనేక ప్రాంతాల్లో ఉపాధ్యాయుడి గా పనిచేసి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేశారని అన్నారు. రంపచోడవరం సౌజా ఎయిడెడ్ స్కూల్ లో 28 సంవత్సరాలుగా పనిచేశారని పేర్కొన్నారు. ఆరు నెలల నుండి రంపచోడవరం ఎంపీపీ మెయిన్ స్కూల్లో పనిచేసి రిటైర్ అవ్వడం గర్వ కారణంగా భావిస్తున్నామని అన్నారు. డేవిడ్ రాజు సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 2023 వ సంవత్సరంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఆవార్డు ఇవ్వడం జరిగిందని అన్నారు.2024 సంవత్సరంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం చేశారని వివరించారు. దశాబ్ద కాలం పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నరని తెలిపారు. భవిష్యత్తులో ఆయన ఆధ్యాత్మిక చింతనలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ క్రిస్టియన్ ఫెలోషిప్ నాయకులు, ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### రైతులు, కార్మికులు,ఉద్యోగులు, దళిత,బడుగు
## బలహీన వర్గాలకు బడ్జెట్‌లో మొండిచెయ్యి

**పే కమిషన్ పై కనీసం ప్రకటన లేదు.. ఐ ఎఫ్ టీ యు నాయకులు ఏ.వి రమణ**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రూరల్ స్థానిక వెంకటగిరి కొండ, ఐఎఫ్టి యు కార్యాలయంలో కే అప్పలరాజు అధ్యక్షతన కేంద్ర బడ్జెట్ పై జరిగిన కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు ఏ.వి రమణ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025- 26 బడ్జెట్ పూర్తిగా పేదలకు మధ్యతరగతి (అతి కొద్ది మందికి తప్ప )వ్యతిరేక బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ వర్గాలకు అనుకూలం గా బడ్జెట్ లో నిధులు కేటాయింపు జరిగింది.రైతులు, కార్మికులు, ఉద్యోగులు, దళితులు బడుగు బలహీన వర్గాలకు మొండిచెయ్యి చూపింది. వస్తువుల ధరలు నియంత్రణ ఊసే లేదు, ధరల స్థిర కరణకు నిధులు కేటాయింపులు లేవు, గ్రామీణ ఉపాధి పథకానికి నిధులు పెంపు లేదు, ఉపాధి కార్మికుల పని దినాలు పెంచే సూచనలు పరిధిలోకి తీసుకోలేదు, బిజెపి ప్రాంత రాష్ట్రాలకు బడ్జెట్లో అధిక ప్రాథమిక నిచ్చి నిధులు కేటాయించడం జరిగింది. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు యువత ఉపాధికి బడ్జెట్లో ఎలాంటి ప్రాథన్యత లేదు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల కు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపు లేదు. కేవలం ధనవంతులకు కార్పొరేట్ రంగాలకు అనుకూలంగా బడ్జెట్ నిధులు కేటాయింపులు ఉన్నాయి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించడంలో ఉపాధి హామీ చట్టాన్ని మరింత బలోపేతం చేయడం మాని 86 వేల కోట్ల రూపాయలు పరిమితం చేసింది. ఉత్పత్తి వర్గాలైన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు, పట్టణ ప్రాంతాల్లో అసంఘటిత రంగ కార్మికులు, సామాజికంగా దళితులు,గిరిజనులు, మైనార్టీలు,అగ్రకుల మధ్య తరగతి,పేదలకు బడ్జెట్ విస్మరించింది. ఆహార భద్రత గతంలో 2.70 లక్షల కోట్లు కేటాయిస్తే ప్రస్తుతం 2.4 లక్షల కోట్లకు కుదించుడం దుర్మార్గము అన్నారు. దేశ జిడిపిలో 70 లక్షల కోట్ల విలువైన వ్యవసాయ రంగంపై అంబానీ ఆగానీ లాంటి అంతర్జాతీయ పెట్టుబడిదారులు కన్ను పడిందని అందుకే కేంద్ర ప్రభుత్వం అన్నదాతకు సాగు దూరం చేసేలా ఎరువుల సబ్సిడీలో కోత పెట్టింది అన్నారు. పేదలకు ఇల్లు కట్టిస్తామని చెబుతూనే గత బడ్జెట్లో కేటాయించి నిధుల్లో కోట పెట్టిందన్నారు దేశంలో అత్యంత శక్తివంతమైన వ్యవస్థగా ఉన్న రైల్వే వ్యవస్థను కేంద్రం నిర్వేర్యం చేస్తుందన్నారు రైల్వే యూనియన్ నుంచి అందించిన అంశాల పట్ల కూడా కేంద్ర ఆర్థిక మంత్రి స్పందించకపోవడం విచారకరమన్నారు. ఐ అర్ ఎనిమిదోవ పే కమిషన్ సంబంధించి కనీసం ప్రకటన లేకపోవడం, రైల్వే అభివృద్ధి ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. మధ్యతరగతి ప్రజలకు ఊరటగా పన్ను మినహాయింపు పరిధిని ఏడు లక్షల నుండి 12 లక్షలు దాక పెంచుతున్నారు. చాలామంది 15 లక్షలు వేతనం కేవలం 3 లక్షలకె పన్ను చెల్లింపు జరుగుతుందని అపోలో ఉన్నారు స్టాండర్డ్ డిటెక్షన్ గా పేర్కొనే 75 వేలను కలుపుకొని 12 లక్షల 75 వేల వరకు పన్ను పన్ను మినహాయింపు ఉంటుంది, అంటే నెలకు 106,250 జీతమన్నమాట ఐదు వేలు దాటిన స్లాబ్ ప్రకారం 60 వేల 750 రూపాయలు పన్ను చెల్లించవలసి వస్తుంది అన్నారు ఇందులో జీతం ఒక్కటే పరిగణించబడదు బ్యాంకుల్లో సేవింగ్స్ పై వడ్డీ పిక్సెడు డిపాజిట్ లపై వడ్డీ ఇంకేటి అన్ని జీతం లేక వస్తాయి కేవలం కొద్దీ మంది మధ్య తరగతి ప్రజలను ఆకర్షించడం కోసం ట్యాక్స్ మినాయింపు తీసుకొచ్చారు అన్నారు. ఇక విభజన హామీలు లేవు, పోలవరం నిర్వాసితులను పట్టించుకోవడం మానేశారు ఇది కేవలం కార్పొరేట్ల అనుకూల బడ్జెట్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టు యు నాయకులు కే రాజు, వి భద్రం, సిహెచ్ సతీష్, వి సతీష్, సత్యనారాయణ పి ఓ డబ్ల్యు నాయకులుకే వెంకటలక్ష్మి, ఏ హైమవతి,అనుష తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి సుభాష్ వీరాభిమాని
## తిరుమలకు పాదయాత్ర

**సుమారు 600 కిలోమీటర్లు నడకలి**
**గత సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించాలని మొక్కు**
**కొబ్బరికాయ కొట్టి పాదయాత్ర ప్రారంభించిన మంత్రి సుభాష్**



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** కె.గంగవరం మండలం సుందరపల్లి గ్రామానికి చెందిన రంకిరెడ్డి మణికంఠ అనే యువకుడు తిరుమల శ్రీవారి దర్శనానికి పాదయాత్రకు శ్రీకారం చుట్టారు.ఈ పాదయాత్ర తన కోర్కెలు తీర్చమని మొక్కెందుకో తన బంధువుల కష్టాలు తీర్చమని కాదు సుమీ తన అభిమాన నాయకుడు,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గత సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో రామచంద్రపురం నియోజకవర్గం నుంచి విజయం సాధించాలని కోరుతూ అప్పట్లో తిరుమల శ్రీవారికి మొక్కుకున్నాడు.ఆ యువకుని న్యాయమైన కోరికను కరుణించిన ఆ శ్రీవారు రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల ద్వారా ఆ యువకుని కోరిక తీర్చారు.గత సార్వత్రిక ఎన్నికల్లో రామచంద్రపురం నియోజవర్గం నుంచి తన అభిమాన రాజకీయ నాయకుడు వాసంశెట్టి సుభాష్ సుమారు 28 వేల ఓట్లు భారీ మెజారిటీతో గెలుపొందారు.ఆ తర్వాత అనూహ్యంగా క్యాబినెట్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నా కోరిక తీర్చావా స్వామి అంటూ,ఆ అభిమాని మణికంఠ ఆనందానికి అవధులు లేవు. తన మొక్కు తీర్చుకునేందుకు నడక యాత్ర చేపడుతూ మంత్రి సుభాష్ ను ఆహ్వానించి, ఆశీస్సులు తీసుకుని గ్రామ పెద్దల సమక్షంలో సోమవారం ఉదయం తిరుమలకు బయలుదేరారు. ముందుగా సుందరపల్లి గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో పూజలు చేసి మంత్రి సుభాష్ తో తిరుమలకు పాదయాత్ర ప్రారంభించారు. మంత్రి సుభాష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు, మానవత్వం పట్ల రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న తరుణంలో, మరో వీరాభిమాని సుమారు 600 కిలోమీటర్లు మంత్రి సుభాష్ క్షేమం కోరుతూ,పాదయాత్ర చేపట్టడం డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో చర్చనీయాంశమైంది. ఎంత అభిమానం లేకుండా 600 కిలోమీటర్లు పాదయాత్ర చేపడతాడంటూ మణికంఠ అభిమానాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు. సామాన్య ప్రజల్లో మంత్రి సుభాష్ సంపాదించుకున్న మంచి పేరుకు ఈ సంఘటన ఉదాహరణగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు నియోజకవర్గంలో ప్రజలు అనుకుంటున్నారు.



# డిఎస్‌పికి అభినందనల వెల్లువ

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుంకర మురళీమోహన్ ను కోకో పెడ్ చైర్మన్ అరిగెల బలరాం మాజీ జెడ్పిటిసి రెడ్డి రామకృష్ణ రెండు రాష్ట్రాల వినియోగదారుల జేఏసీ సభ్యులు సత్తిరాజు ఆదిత్య కిరణ్ గుబ్బల మూర్తి తమ్మన సాయి ప్రసాద్, గమిడి శ్రీను, మట్టబాలు, భీమేశ్వరరావు కొత్తపల్లి సూరిబాబు తదితరులు డీఎస్పీ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. డిఎస్పీగా కొత్తపేట బదిలీ కాబడిన సుంకర మురళీమోహన్ గతంలో కొత్తపేట ఎస్.ఐ గా అందరికీ సుపరిచితులు కావడంతో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ హెూదాలు కలిగిన నాయకులు అభినందనలతో శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఎన్నికల కోడ్ కారణంగా బ్రేక్ పడ్డ ఫీజు పోరు

## మార్చి 12కు వాయిదా

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థులకు వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ ఈనెల 5న తలపెట్టిన ఫీజు పోరు కార్యక్రమాన్ని మార్చి 12 వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు తాడేపల్లి ప్రధాన కార్యాలయం నుంచి ప్రకటన విడుదలైందని తెలిపారు. రాష్ట్రంలోని మెజారిటీ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఫీజు పోరు కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరినా, ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఆ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత, మార్చి 12వ తేదీన ఫీజు పోరు నిర్వహించాలని నిర్ణయించినట్లు మండపేట జేసియస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు తెలిపారు.






మంగళవారం 4/ ఫిబ్రవరి/2025
www.viswamvoice.com

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


## ఫీజు రీఎంబర్స్మెంట్ పోరు కార్యక్రమంలో పాల్గొనండి

### గన్నవరపు శ్రీనివాస్



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశల మేరకు ఫీజ్ రీయింబర్స్మెంట్ (ఫీజు పోరు షురూ) అనే కార్యక్రమం కోసం ఈనెల 5వ తేదీన (బుధవారం) జరగబోయే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పి గన్నవరం నియోజకవర్గం సమన్వయకర్త గన్నవరపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల విత్తనాల శేఖర్ అధ్యక్షతన ఆయన స్వగృహంలో మండల స్థాయి సమావేశం నిర్వహిం చారు. ఈ కార్య్ర మనికి ముఖ్య అతిథిగా అయినవిల్లి జడ్పిటిసి సభ్యులు, పి.గన్నవరం నియోజవర్గ సమన్వయకర్త గన్నవరపు శ్రీనివాసరావు పాల్గొన్నా రు. ఫీజు రీయంబర్స్మెంట్ (ఫీజు పోరు షోరు) కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కూడా పాల్గొని నిరసన తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాముల రాజేశ్వారి దేవి , మందపాటి కిరణ్ కుమార్ ,జడ్పీటీసీ భూడిద వరలక్ష్మి, దోమ్మేటి వెంకటేశ్వరావు, పేరి కామేశ్వరావు ,మట్టపర్తి శెట్టిగారు, మైల అనందరావు, పేరి శ్రీనుగారు, సుధాబత్తుల భార్గవి రాము, ముత్తభత్తుల ప్రశాంత్ ,దోమ్మేటి సత్యమోహన్, ఉందిర్తి నాగబాబు, ముత్తబత్తుల మణిరత్నం, కుడిపూడి సత్తిబాబు, చిరుతపుడి సర్పంచ్ కోట బేబీరాణి, వానచర్ల దుర్గ పండు, నూకపేయి సత్యనారాయణ, భూడితి సత్యనారాయణమ్మ , నెల్లి ఏడుకొండలు , వడల కృష్ణమూర్తి, అప్పన్న శ్రీను, దంగేటి సూర్యనారాయణ, గంటి శ్రీను , పితాని కాళీ, గోగి శ్రీ రామూర్తి, గుత్తుల వెంకటేశ్వరావు, గుబ్బల మహేష్ , గోసంగి శ్రీను, కుడిపూడి శ్రీను, ఎల్లమల్లి జై బాబు. కదలి సత్యనారాయణ, పిల్లి భాగ్యలక్ష్మి తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయడానికి

# ప్రణాళికలు సిద్ధం చేసే దిశగా చర్యలు

### డిఇఒ డాక్టర్ షేఖ్ సలీమ్ భాషా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు విద్యా ర్థుల సంసిద్ధం చేయడానికి కఠినమైన ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు విద్యా ర్థులను సర్వ సన్నద్ధం చేయడానికి విద్యా శాఖ వివిధ చర్యలు చేపట్టిందన్నారు. ప్రతి పాఠ శాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో ప్రత్యేక విద్యా ప్రేరణ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వ హించడం జరుగు తుంద న్నారు ఉదయం, సాయంత్రం, సెలవు దినాల్లో అదనపు తరగతులు నిర్వహిం చాలని ప్రధా నోపాధ్యాయులు, ఉపా ధ్యాయులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. పరీక్షల నిర్వహణ ఎస్.సి.ఈ.అర్.టి .అం దించిన మూడు మోడల్ పేపర్లను ప్రతి విద్యార్థి పూర్తిగా అభ్య సించేలా చర్యలు తీసు తీసుకుం టున్నామన్నారు జిల్లా కామన్ ఎగ్జామినే షన్ బోర్డు ఆధ్వర్యంలో ఇప్పటివరకు 7 దశల్లో పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. 8వ దశ లో ఎస్. సి.ఈ.అర్.టి.మొదటి మోడల్ పేపర్, ఆపై ప్రీ-ఫైనల్, అనంతరం మిగిలిన రెండు మోడల్ పేపర్లు నిర్వహించ ను న్నామన్నారు మొత్తం నాలుగు గ్రాండ్ టెస్టులు నిర్వహించి విద్యార్థులను పూర్తిగా సన్నద్ధం చేస్తు న్నట్లు వెల్లడించారు. టాస్క్ ఫోర్స్ టీం ఏర్పా ట్లు ఫిబ్రవరి రెండో వారం లో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి, జిల్లా అంతటా హైస్కూ ళ్లను సందర్శించనుందన్నారు. విద్యార్థుల ప్రగతిని పరి శీలించి, తక్కువ సమయంలో తీసుకోవాల్సిన చర్యలను సూచించనుందన్నారు. వి ద్యార్థుల కొరకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తూ ఉదయం, సాయంత్రం త రగతులకు హాజరయ్యే విద్యార్థులకు ప్రధానోపా ధ్యాయుల ఆధ్వర్యంలో స్నాక్స్ అందించనున్నారు. నూతనవిధానాలతో విద్యా ప్రమాణాలు మెరుగుపరి చేందుకు చేపట్టిన చర్యలను పూర్తిగా ఆచరణలోకి తే వాలన్నారు పరీక్షల పట్ల అనవసర ఆందోళన శారీరక భావోద్వేగా ప్రతి కూలతలను తొలగించాలన్నారు. ప్రతికూల ఒత్తిడి పెరిగిన యువతలో ఏకాగ్రత సడలడం ఆందోళన పెరిగి ఎక్కువ సమయం చదవకపో వడం జరగకుండా మెలకు వలుజాగ్రత్తలు పాటించాలన్నారు. పిల్లల శక్తి సామర్థ్యాలను అంచనా వేసి వారికి మార్గ నిర్దేశం చేస్తూ వారి ఎదుగుదలకు చేయూత నందించా లన్నారు పరీక్షలే జీవితం కాదని జీవితంలో పరీక్షలు ఒక భాగం మాత్ర మేనని పిల్లలకు ధైర్యాన్ని నూరి పోయాలన్నారు. ఉపాధ్యాయులు అవసరానికి లోబడి సెలవులను విని యోగించుకోవాలని సూచించామన్నారు. ఈ ఏర్పాట్లన్నీ అత్యంత పకడ్బందీగా చేపట్టి, పరీక్షలను విజయ వంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యా ర్థుల అభ్యాసాన్ని మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విద్యా సంస్థల సహకారం ఎంతో అవసరం. విద్యార్థుల విజయం కోసం అందరూ కలసికట్టుగా పనిచే యాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు.

## దేశభక్తి, క్రమశిక్షణ 'స్కౌట్అండ్‌గైడ్' ద్వారా సాధ్యం



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్:** స్కౌట్ అండ్ గైడ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొం దించాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా సూచించారు. మండలంలోని చెయ్యేరు శ్రీనివాస ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో స్కౌట్ మాస్టర్స్ అండ్ గైడ్ కెప్టెన్స్‌కు నిర్వహించిన శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో డాక్టర్ సలీం బాషా మాట్లాడుతూ విద్యార్థులను సమాజ సేవకులుగా తీర్చిదిద్దడానికి ప్రారంభించబడిన బాలభట ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత శిక్షణ పొందిన ఉపాధ్యాయులపై ఉందన్నారు. వారం రోజుల పాటు ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకుని, పీఎంశ్రీ పాఠశాలల్లో విద్యార్థులతో స్కౌట్ అండ్ గైడ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. శిక్షణను సమర్ధవంతంగా నిర్వహించిన డీఈవో సలీం బాషాను స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టెన్స్ సత్కరిం చారు. సమావేశంలో సమగ్ర శిక్షా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారి జి.ప్రవీణ్‌కుమార్, సీఎంవో బీవీవీ సుబ్రహ్మణ్యం, ఏపీవో డాక్టర్ ఎంఏకే భీమారావు, లీడర్ ఆఫ్ ట్రైనీస్ శివనాగిరెడ్డి, సుగుణారాజేంద్రన్, అసిస్టెంట్ లీడర్ ఆఫ్ ట్రైనింగ్ సుబ్బలక్ష్మి, టీవోటీలు హెబ్సీబా, దుర్గామాధవి, గోపాలకృష్ణ, కృష్ణప్రసాద్ తదితరులు మాట్లాడారు. అనంతరం బేసిక్ ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చారు.

# అభ్యసనా సామర్థ్యాల పెంపుదలకు ఎఫ్ఎల్ఎన్

### - మార్చి నెల నుంచే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ చేపట్టాలి - డీఈవో డాక్టర్ సలీం భాష



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్:** తరగతుల వారీగా విద్యార్థి అభ్యసన సామర్థ్యాల సాధించడానికి ప్రాథమిక దశ నుంచి పునాది అభ్యసనం ఉండా లని, దీనికి ఫౌండేషన్ అండ్ న్యుమరసీ (ఎఫ్ఎల్ఎన్) ఉపకరి స్తుందని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా పేర్కొ న్నారు. మండలంలోని చెయ్యేరు శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలో జరుగుతున్న 9వ దశ ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్‌ను సోమవారం ఆయన ప్రారంభిం చారు. ఈ సంద ర్భంగా డీఈవో డాక్టర్ సలీం భాష ఉపాధ్యాయు లనుద్దేశించి మాట్లాడుతూ ఒక భవన నిర్మాణానికి పునాది ఎంత అవసర మో, ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి విద్యార్థికి కూడా భాష, గణితంపై ప్రాథమిక భావనలతో కూడిన పునాది అవసరమన్నారు. విద్యార్థుల స్థాయి ఆధారంగా విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థుల అభ్యసనా స్థాయి పెరుగు తుందని, ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో ఒకటవ తరగతి విద్యార్థి స్థాయికి అనుగుణంగా బోధన సాగాలన్నారు. ఒకటవ తరగతి బోధన చేసే ఉపాధ్యాయుడు ఆ విద్యార్థి భవిష్యత్‌కు దిశానిర్దేశం చేస్తూ మార్గదర్శకత్వం చేయాలన్నారు. ఈ ఏడాది మార్చి నెల నుంచే వచ్చే అకడమిక్ సంవత్సరానికి పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంపుదలకు కృషి చేయాల న్నారు. ట్రైనింగ్ సెంటర్ కోఆర్డినేటర్, సమగ్ర శిక్షా ఏఎంవో పి.రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఎఫ్ఎల్ఎన్ శిక్షణను సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1,245 ప్రాథమిక పాఠశాలల్లో 950 మంది ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ పొందారన్నారు. చివరి స్పెల్‌లో భాగంగా 371 మంది శిక్షణ పొందుతున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో డైట్ లెక్చరర్ కె.కళావతి, ఎంఈ వోలు వైవీవీ సత్యనారాయణ, రాయుడు ఉదయ భాస్కరరావు, కేఆర్‌పీలు అంకం చంద్రసూర్యం, ఎ.కొండలరావు, డీఆర్పీలు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో

# చెల్లూరు స్కూల్‌కు పుస్తకాలు, కుర్చీలు వితరణ

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వసంత పంచమి సందర్భంగా సోమవారం మండల ప్రాథమిక పాఠశాల మహాత్మా గాంధీ నగర్ చెల్లూరు నందు చెల్లూరు బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ కె.చంద్రశేఖరరావు పదివేల రూపా యల సామాగ్రిని పాఠశాలకు అందించారు. సుమారు నాలుగు వేల నాలుగు వందల ఖరీదు చేసే రెండు కుర్చీలను, ఐదు వేల ఆరు వందల రూపాయల విలువ గల నోట్ పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.ఆర్ తాతాజీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులు పి.రామకృష్ణ, ఎస్ఎంసి చైర్మన్ జి. ప్రసాద్ మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి రైతు పండించిన పంట

# ఈ - పంటలో నమోదు చేసుకోవాలి

### - ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి
### - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసుబాబు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలంలోని కోడూరుపాడు గ్రామంలో జరుగుతున్న ఈ-పంట ఈ కేవైసీ నమోదు పక్రియను జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తాను పండించిన పంటను ఈ-పంట నందు నమోదు చేసుకొని ఈ కేవైసీ చేయించుకోవలన్నారు. ఈ-పంట నమో దు చేయించుకోవడం వలన రైతులకు పంట నష్ట పరిహారం, పంటల భీమా, వడ్డీలేని రుణాలు ,ధాన్యం కొనుగోలు మొదలగు పథకాలు అమలవుతాయి అని అన్నారు . జిల్లాలో ఇప్పటివరకు 160893 ఎకరాల్లో వరి నాట్లు పూర్తి అయ్యింది అని తెలియజేశారు. ఇప్పటివరకు జిల్లాల్లో 146157 ఎకరాల్లో వరి ఈ-పంట పూర్తి అయ్యింది అని అన్నారు. 57334 ఎకరాల్లో ఈ- పంట ఈ కేవైసీ పూర్తి అయ్యింది అని అన్నారు. ఈ- పంట నమోదు పక్రియను ఈ నెల నేల 10వ తారీఖు లోపు పుర్తిచేయ్యాలి అన్నారు. అల్లవరం మండలంలో ఇప్పటి వరకు 3619 ఎకరాల్లో వరి నాట్లు పూర్తయినాయి అన్నారు. ఇప్పటి వరకు 3200 ఎకరాల్లో ఈ-పంట నమోదు పూర్తయిందని తెలియజేశారు. వరిలో కండం తొలుచు పురుగు నివారణకు మోనోక్రోటోపాస్ 2 మీ.లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమం లో సహాయ మండల వ్యసాయాధికారి ఎన్ వి వి సత్యనారా యణ, వ్యవసాయ విస్తరణ అధికారి ఎమ్ . సుభ గణేష్ మండల వ్యవసాయ సహాయకులు బొంతు యుగ శ్రావణి, రైతులు పాటి సింహాద్రి, పిల్ల సత్యనారాయన మూర్తి, పిత సత్యనారాయన, ఇదరాపల్లి సత్యనారాయన రాజు, నగ వెంకట స్వామీ, మొదలగువారు పాల్గొన్నారు.



## విద్యా బాల మందిర్‌లో వసంత పంచమి సరస్వతీదేవి పూజ

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో మాఘశుద్ధ పంచమి సరస్వతీ దేవి జన్మించిన రోజు విద్యార్థులు పూలు, పండ్లు, స్వీట్సు కొబ్బరికాయలు కొట్టి భక్తి శ్రద్ధలతో పూజిం చారు. కరస్పాండెంట్ అనురాధ మాట్లాడుతూ





సరస్వతీ దేవి అంటే విద్యకు అధిదేవత, విద్య అంటే తెలుసుకొనుట, విద్య వలన వినయం లబిస్తుంది ఆ విద్యను నేర్పు ఉపాధ్యాయులు అందరూ సరస్వతీ స్వరూపులే, అందువల్ల విద్యను ఎంతైతో గౌరవిస్తామో అదే విధంగా విద్యను నేర్పించే గురువులను అంతే గౌరవించాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్నం బాల విజయరావు జన్మదిన వేడుకలు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండ లం ఇరుసుమండ గ్రామానికి చెందిన రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిన్నం బాలవిజయరావు పుట్టినరోజు వేడుకలను ఆయన స్వగృహంలో తెలుగుదేశం నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు పుల్లేటికు గ్రామానికి చెందిన వక్కలంక బుల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఒక్క లంక బుల్లయ్య చిన్న బాల విజయరావును పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించారు. రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీలో అనేక పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో యడ్లపల్లి తుక్కయ్య, నేదునూరి వెంకట రమణబాబు, జనసేన నాయకుడు కోట శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు వై.ఆదినారాయణ. తదితరులు పాల్గొన్నారు. చిన్నం బాలవి జయరావు పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని వక్క లంక బుల్లియ పేదలకు వస్త్రాలు బహూ కరించారు.




### ఛాంపియన్షిప్ సిరీస్
## ఎఐటిఎ అండర్ 16 ప్రారంభించిన పంతం

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి టెన్నిస్ అసోసియేషన్, మరియు కాకినాడ టెన్నిస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆదారిటీ గ్రౌండ్స్‌లో జరిగే ఛాంపియన్షిప్ సిరీస్-ఎఐటిఎ అండర్ 16 ను ప్రారంభోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించిన కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పంతం నానాజీ.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టెన్నిస్ క్రీడాకారులకు యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



### ముంచెత్తిన మంచు..
## కమ్మేసిన పొగ..

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేటలో సోమవారం మంచు తెర కమ్మేసింది. ఉదయం నుండి మంచు పొగ చుట్టేసింది. ప్రస్తుతం అసాధారణ వాతావరణం ఉంటుంది. పగలు ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగాయి. రాత్రి సమయం లో చలి వుంటుంది. తెల్లవారుజామున మంచు విపరీతంగా కురుస్తుంది. దీంతో వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కాగా మంచు వలన ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ద్విచక్ర వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.







# ప్రతిభ కనపరిచిన మెరిట్ విద్యార్థులకు పురస్కారాలు

### మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్‌కు ప్రజా మిత్ర అవార్డు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** మోడరన్ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా స్కాలర్షిప్ కం అడాప్షన్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు మోడరన్ విద్యా సంస్థల ప్రాంగణంలో అవార్డుల ప్రధానోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలకు చైర్ పర్సన్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి మోడరన్ అధినేత లయన్ డాక్టర్ జి.వి. రావు కృషి అభినందనీయం అన్నారు. అనంతరం మోడరన్ అధినేత జివి రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ఇచ్చేలా మోడరన్ విద్యాసంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు అవగాహనతో విద్యాభ్యాసన చేయాలని సూచించారు. జి వి రావు మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి శ్రీధర్‌ని ఉదేశించి మాట్లాడుతూ మొదటిసారి రాజకీయ నాయకురాలుగా ప్రయాణం ప్రారంభించిన నాటి నుండి నేటి వరుకు ఎక్కడ రాజి పడకుండా ఎన్నుకున్న ప్రజలకు మంచిచేయాలనే తపనతో అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజా పాలన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి శ్రీధర్ అభినందనలు తెలియజేసారు. ప్రజలు కోసం పని చేస్తున్న ప్రజా నాయకురాలుకి మోడరన్ సంస్థలు ఆధ్వర్యంలో ప్రజా మిత్ర అవార్డుతో సత్కారించి చిరు సత్కారం చేశామని రావు అన్నారు. అలానే ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా మోడరన్ జూనియర్ కాలేజ్ అకాడమిక్ మరియు పోటీ పరీక్షలలో కూడా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ తర్వాత ఉండే వివిధ కోర్సులను సవివరంగా విద్యార్థులకు వాటి తల్లిదండ్రులకు తెలియజేశారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమయపాలన సక్రమ ప్రణాళిక విజయానికి మార్గమని విద్యార్థులకు తెలిపారు. తమ చిన్నారులకు మెరిట్ అవార్డు దక్కడం పట్ల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆప్సా అధ్యక్షుడు డి. సత్తిబాబు,వైస్ ప్రిన్సిపల్ పిఎస్ ప్రకాష్,అకాడమిక్ అడ్వైజర్ సిహెచ్ శ్రీనివాస్,మ్యాథ్స్ ఫ్యాకల్టీ జీ సతీష్ పాల్గొన్నారు.

### రీ సర్వేలో యెంట్రుకోన విలేజ్ బౌండరీస్ ఫిక్స్ చేసి
# రైతులకు భూసమస్యలు రాకుండా సర్వే చేయండి

- రీ సర్వేలో విలేజ్ బౌండరీస్ ఫిక్స్ చేయకుండా సర్వే చేయడం వల్ల రైతులకు భూసమస్యలు వస్తున్నాయి
- సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్



**అల్లవరం మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** యెంట్రుకోన గ్రామంనకు రీసర్వే వెరిఫికేషన్ చేయడానికి సోమవారం జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ విచ్చేశారు. గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ తో మాట్లాడుతూ గ్రామంలో రీసర్వే చేసినప్పుడు ముందుగా విలేజ్ బౌండరీస్ ఫిక్స్ చేయమని రీ సర్వేలో విలేజ్ బౌండరీస్ ఫిక్స్ చేయకుండా,సర్వే చేయడం వల్ల రైతులకు భూసమస్యలు వస్తున్నాయి అని, రైతులకు నిర్దిష్టమైన సర్వే కంప్లీట్ చేయమని,జిల్లా ఏ డి తో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి జ్యోతి ప్రియా మండల సర్వేరు రెవెన్యూ డిపార్ట్మెంట్ సర్వే టీంలు పంచాయతీ సిబ్బంది పెద్దిరాజు వేమలరావు పాల్గొన్నారు.

## ఢిల్లీ దర్బార్ హొటల్ యజమానికి రూ.6000 జరిమానా విధింపు




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో సెక్రటరీ బండి వీరన్న అమలాపురం పట్టణంలోని ముస్లిం వీధిలో ఉన్న ఢిల్లీ దర్బార్ హొటల్‌లో ఆకస్మికంగా తనిఖీలు చేసి, కిచెన్ రూమ్ అపరిశుభ్రంగా ఉండడంతో పాటు, హొటల్ వ్యర్థాలను డ్రైన్ లో పడవేయడంతో హొటల్ యజమాని "మహ్మద్ ఆజాం"కి రూ.6000 జరిమానా విధించారు. హొటల్‌లో ఆహార పదార్థాలు తయారు చేసే కిచెన్ రూమ్, తయారు చేసిన ఆహార పదార్థాలు ఉంచే చోట పరిశుభ్రంగా ఉంచుకోవాలని,అలాగే మిగిలిన ఆహార పదార్థాలను, వ్యర్థాలను డ్రైన్‌లో విడిచిపెట్టవద్దని హొటల్ యజమాని మహ్మద్ ఆజాంకి గట్టిగా హెచ్చరించారు. ఇక మీదట శుభ్రతను పాటించకపోతే హొటల్ ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అమలాపురం పట్టణంలోని హొటల్స్‌ను నిర్వహించే యజమానులు అందరూ హొటల్స్‌లో శుభ్రత పాటించాలని, ప్రజారోగ్యానికి హాని కలిగించే హొటల్స్‌పై తనిఖీలు నిర్వహించి,కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సెక్రటరీ వి.సతీష్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ఏలేశ్వరంలో ఈ నెల 8న
## ఉచిత కంటి వైద్య శిబిరం

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం నగర పంచాయతీ ఏలేశ్వరంలోఈ నెల 8 స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం లో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం ఖాన్ తెలిపారు. ఈ శిబిరంలో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు ఇతర ఈ హెచ్ ఎస్ పథకం లబ్ధిదారులకు రాజమండ్రి అకిరా కంటి ఆసుపత్రి వైద్యులు ఉచితంగా పరీక్షలు ఆపరేషన్లు నిర్వహించనున్నారు అన్నారు. ఈ శిబిరంలో కేటరాక్ట్ ఆపరేషన్లు నూతన సాంకేతికతతో సున్నితంగా కోత కుట్లు లేకుండా నిర్వహిస్తారన్నారు. ఈ శిబిరానికి ప్రముఖ నేత్ర వైద్యులు హాజరై ఉచిత వైద్యం అందిస్తారని ఈ అవకాశాన్ని ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### స్వతంత్ర ఎమ్మెల్సీఅభ్యర్థిగా జీవి సుందర్ పోటీ
## పట్టభద్రుల సమస్యలపై ప్రాధాన్యం

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల స్వతంత్ర అభ్యర్థిగా జీవి సుందర్ పోటీ చేయనున్నారు. ఈ విషయాన్ని సుందర్ తండ్రి అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ సోమవారం కాకినాడలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా హర్ష కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత, గత ప్రభుత్వాలు ప్రజలను మోసం చేసే హామీలు ఇచ్చాయన్నారు. తాను తొలి నాటి నుంచి అన్యాయాన్ని ప్రశ్నించేతత్వం ఉండడంతో తన రెండవ కుమారుడు సుందర్ను పట్టబద్రుల స్థానానికి పోటీలో నిలిపానన్నారు. ప్రజలు, పట్టభద్రుల తరపున సమస్యలను సుందర్ మండలిలో తన వాణిని వినిపిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా అభ్యర్థి జీవి సుందర్ మాట్లాడుతూ తన ముందు పని చేసిన వారి గురించి తెలుసు కున్నానని వారు ఉద్యోగ సమస్యలపైనే మాట్లాడారే తప్పా పట్టభద్రుల గురించి ప్రస్తావించలేదన్నారు. తాను సొంతంగా పట్టభద్రులకు ఉపయోగపడే మేనిఫెస్టోను తయారు చేసుకున్నానని విద్యా, ఉపాధి, హామీలపై దృష్టి సారిస్తానన్నారు. త్వరలోనే నామినేషన్ వేస్తారని సుందర్ చెప్పారు. ఇంతకుముందు సీఎంలు పనిచేసిన చంద్రబాబు, జగన్ ఇద్దరు నిరుద్యోగులను, పట్టభద్రులను మోసం చేశారన్నారు. తనను గెలిపించాలని సుందర్ అభ్యర్థించారు. అనంతరం మేనిఫెస్టో కాపీని విడుదల చేశారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు తాళ్లూరు రాజు, నాయకులు బొజ్జా ఐశ్వర్య, నేతల హరిబాబు, కాశీ లక్ష్మణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో రూ.5వేలు విరాళమిచ్చిన ముదునూరి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో పలివెల ఈశ్వరరావు మాతృమూర్తి ఇటీవల మరణించగా ఆమె దేశం దిన ఖర్చులుగా ఉడుత సాయంగా రూ. 5,000 నగదును ముదునూరి మురళీకృష్ణంరాజు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్, నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు ఆర్థిక సాయం అందించారు. అన్నవరంలోని ఈశ్వరరావు కుటుంబాన్ని కృష్ణంరాజు, ఆయన కార్యకర్తల బృందం సోమవారం సందర్శించారు. ఆ కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఆపదలో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఇతోధికంగా ఆదుకోవాలని ముదునూరి మురళీకృష్ణంరాజు చారిటబుల్ ట్రస్ట్ సంకల్పించిందని మురళీ కృష్ణంరాజు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, వై.కా.పా. నాయకులు కొండపల్లి అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు దడాల సతీష్, వార్డు సభ్యులు కొల్లు చిన్న, పలివెల కొండలరావు, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, బొల్లు సత్యాలు, జువ్వల దొరబాబు, మర్రి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహిస్తున్న వాడపాలెం సత్తెమ్మతల్లి సంబరాలు

### ఉత్సవాలకు డి.ఎస్.పిని ఆహ్వానించిన ఉత్సవ కమిటీ



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** వాడపాలెం గ్రామంలో జరుగుతున్న సత్తెమ్మ తల్లి ఉత్సవాలకు కొత్తపేట డిఎస్పి సుంకర మురళీ మోహన్ ను సత్తెమ్మతల్లి ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. వాడపాలెం గ్రామంలో ప్రతి నాలుగేళ్లకు ఒకసారి నిర్వహించే ఉత్సవాలను ఉత్సవ కమిటీ గ్రామస్తులు సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి నెల ఒకటవ తేదీ నుండి ప్రారంభమై 15వ తేదీ వరకు సంబరాలు జరుగుతాయి. ఉత్సవాలలోని మూడు దినాలు 7, 9, 12 తేదీలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. 7 వ తేదీ సాయత్రం భారీగా బాణసంచా కాల్పులు 9 వ తేదీ ఉదయం భారీ అన్న సమారాధన, సాయత్రం వివిధ రంగాలకు చెందిన 1500 మంది కళాకారులుతో బ్రహ్మాండమైన ఊరేగింపు. 12 వ తేదీ జబర్దస్త్ టీం వారిచే ప్రోగ్రాం ఏర్పాటు ఇప్పటికే ప్రారంభమైన ఉత్సవాలలో ప్రతిరోజు ఉదయం సాయంకాలం వివిధ కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఉత్సవ కమిటీ వారు తెలిపారు. ఘనంగా నిర్వహిస్తున్న సత్తెమ్మ తల్లి ఉత్సవ కమిటీని డిఎస్పి మురళీ మోహన్ అభినందించారు. చింతపల్లి బాలు, సింగిరెడ్డి గోవింద్ స్వామి,కట్ట శ్రీను, బండారు పెద్ద వెర్రియ్య (చిట్టిబాబు), బండారు రాజేష్, కడియం భాస్కరరావు, గుబ్బల మూర్తి, తమ్మన సాయిప్రసాద్, శ్రీకాకుళపు బంగారం తదితరులు పాల్గొన్నారు.

### నెల్లిపూడిలో విజయవంతమైన
## ఉచిత నేత్ర వైద్య శిబిరం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి పూర్వపు పంచాయతీ కార్యాలయంలో మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు, నెల్లిపూడి జనసేన అధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి) నేతృత్వంలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి నేత వరుపుల తమ్మయ్యబాబు ప్రారంభించారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రికి చెందిన ముగ్గురు వైద్య నిపుణుల బృందం సుమారు 71 మంది నేత్ర రోగులకు ఉచితంగా నేత్ర వైద్య పరీక్షలను నిర్వహించారు. పూర్వపు పంచాయతీ కార్యాలయం ఆరుబయట ప్రాంగణంలో నిర్వహించిన ప్రారంభ బహిరంగ సభలో తమ్మయ్యబాబు తోపాటు యోగా భారత్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి నేత వరుపుల తమ్మయ్యబాబు ప్రోత్సాహంతో ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు వైద్య శిబిరం నిర్వహణకర్త తలపంటి అప్పారావు (బుజ్జి) వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడైన మేడిశెట్టి సూర్యకిరణ్ (కత్తిపూడి బాబీ), జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు సుబ్రహ్మణ్యం, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్, శంఖవరం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు మేకల కృష్ణ, తలపంటి నాగేశ్వరరావు, తలపంటి వీరబాబు, తలపంటి హనుమంతు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

### విద్యానిధి పాఠశాలలో
## వసంత పంచమి వేడుక

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలోని స్థానిక పాఠశాల అయిన విద్యానిధి స్కూల్లో సంత పంచమి వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ముందుగా పాఠశాల చైర్మన్ ఏ. బి. నాయుడు మాట్లాడారు. ఈ వసంత పంచమి అనేది నాగశుద్ధ పంచమి నాడు జరుపబడుతుందని, దీనిని శ్రీ పంచమి , మదన పంచమి అని కూడా అంటారు. సర్వవిద్యలకు ఆధారం సరస్వతి దేవి కనుక, దేవి జన్మదినం సందర్భంగా ఈ వేడుకను జరుపుకుంటారని దీనితో వసంత రుతువు ప్రారంభమవుతుందని తెలియజేశారు. ఈ రోజున విద్యార్థులచే సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ దేవిని పూజిస్తే సకల ఐశ్వర్యం, విద్య, మేధ, ఆలోచన, ప్రజ్ఞ కలుగుతాయని దీని యొక్క ముఖ్య ఉద్దేశం. తదనంతరం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. తర్వాత పాఠశాల



ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా అమలాపురం ఎర్ర వంతెన వద్ద గల శ్రీ గాయత్రీ మాత దేవాలయం సందర్శనార్థం విద్యార్థులను తీసుకొని వెళ్లి ఆ సరస్వతీ దేవి శ్లోకాలను విద్యార్థులచే పఠించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏ.శ్యామల మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సినీ దర్శకుడు కాశీ విశ్వనాద్ చే సీతానగరం పిహెచ్సికి ఆక్సిజన్ యూనిట్ బహుకరణ



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామానికిచెందిన ప్రముఖ సినీ దర్శకుడు యనమదల కాశీవిశ్వనాథ్ సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి రోగులకు అత్యవసరమైన ఆక్సిజెన్ యూనిట్ ను సీతా నగరం పిహెచ్ సి వైద్యులు డా. ఎ. వి.కె.చైతన్య డా.ఎన్ రాజులకు కాశీ విశ్వనాథ్ చేతుల మీదుగా పురుషోత్తపట్నంలోని తమ స్వగృహంలో వారికి అందించారు. ప్రభుత్వ వైద్యాధికారులు కాశీ విశ్వనాథ్ చేసిన మంచి పనికి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మండ రాంబాబు,వేములపల్లి గంగరాజు,జుజ్జవరపు రాంబాబు , ఎం పి హెచ్ ఈ ఓ వై.ఎస్.రాయుడు, ఎం ఎల్ హెచ్ పి పి.రత్నకుమారి, ఎ. ఎన్.ఎం పద్మ జ్యోతి పాల్గొన్నారు.

## శ్రీరంగపట్నం సరస్వతిలో సామూహిక అక్షరాభ్యాసము-శివాజీ



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీరంగపట్నం సరస్వతి విద్యానికేతన్ నందు "వసంత పంచమి"పర్వదినాన్ని పురస్కరించుకుని మూడు నుండి ఐదు సంవత్సరాల చిన్నారులకు వేదపండితులచే సరస్వతి స్కూల్ ఆవరణలో కరస్పాండెంట్ పెనకటి శివాజీ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసాన్ని వైభవంగా నిర్వహించారు. సోమవారం 50మంది చిన్నారులకు శివాజీ చేతులమీదుగా అక్షరాభ్యాస కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ తమ విద్యాసంస్థలు ప్రతి ఏడాది రెండుసార్లు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, చిన్నారులకు వారి తల్లితండ్రులు వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం చేయించినందుకు కరస్పాండెంట్ శివాజీ విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు . ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ పెనకటి శివాజీ, ప్రధానోపాధ్యాయులు జి రాజా, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఛలో హైదరాబాద్ వేల గొంతులు - లక్షల డప్పులు పోస్టర్ విడుదల



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్‌లో చేపట్టనున్న వేల గొంతులు – లక్ష డప్పులు మహ ప్రదర్శన పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రం స్వర్ణాంధ్ర ప్రెస్ క్లబ్ నందు ఎమ్మార్పీఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంగారు శేఖర్ బాబు పిలుపునిచ్చారు. దళితులంతా ప్రతీ ఇంటి నుంచి ఒక డప్పు తీసుకుని రావాలని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ఎంఆర్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ,మాదిగ ఉప కులాల వారు ఈ బహిరంగ సభకు హాజరుకావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కొప్పాక రాజారావు,చిడిపి నకుల సురేష్,సనమండ్ర లాజరు,ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దాల ఏసుపాదం,మద్దాల కొండలరావు,టిడిపి బంగారయ్య,కొల్లి రాజు,ఎం రమేష్,ఎంఆర్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు చిడిపి దావీదు తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 5నుంచి చందన యాత్ర మహోత్సవాలు

- 5న తిరువీధి ఉత్సవం .. 6న కల్యాణోత్సవం
- 7న నిజరూప దర్శనం.. 9న అన్నసమారాధన ..పుష్పయాగం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక కోరుకొండ రోడ్డులోని సింహాచల నగర్ శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి క్షేత్రంలో శ్రీ మదుభయ వేదాన్తాచార్య పీఠం ట్రస్టు,శ్రీరంగం ఆధ్వర్యాన ఫిబ్రవరి 5నుంచి 9వ తేదీ వరకూ 23వ వార్షిక చందనయాత్ర మహోత్సవాలు నిర్వహించడానికి ఆలయ ధర్మకర్తలు కాలెపు సూర్య సింహాచలం,కాలెపు నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడి యా సమావేశంలో అర్చకులు అవసరాల శ్రీకిరణ్ స్వామి వివరాలు వెల్లడించారు. 4వతేదీ మంగళవారం సాయం త్రం 6గంటలకు ఉత్సవ ప్రార్ధన,విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, ఋత్విక్ వరుణం, రక్షాసూత్రం, అంకురారోపణ, వైనతేయ ప్రతిష్ఠ జరుగుతాయని తెలిపారు. 5వ తేదీ బుధవారం ఉదయం 8గంటలకు ధ్వజారోహణ (గరుడ ప్రసాదం),యాగశాల ప్రవేశం, నిత్యహోమాలు, నిత్య పూర్ణాహుతి,సంతాన సాఫల్యం కోసం గరుడ ప్రసాద వితరణ ఉంటాయని వివరించారు. సాయంత్రం 4 గంటలకు తిరువీధి (గరుడ సేవ) ఉత్సవం ఉంటుందని ఆయన చెప్పారు. ముప్పిరాల అనంతాచార్యులు, పరాశర రఘునాథ భట్టర్ స్వామి ఆధ్వర్యంలో ఆలయం నుంచి మొదలై, కంబాలచెర్వు,దేవీచౌక్, కోటగుమ్మం, మెయిన్ రోడ్డు, సాయికృష్ణ,భారతబొమ్మలు, జాంపేట, కంబాలచెర్వు మీదుగా సుమారు 11కి.మీ ఊరేగింపు సాగి, తిరిగి ఆలయానికి చేరుతుంది.6వ తేదీ గురువారం ఉదయం 8గంటలకు నిశా చూర్ణోత్సవం (పసుపు కొట్టుట), నవకలశస్నపనం, సాయంత్రం 6గంటలకు ఎదురు సన్నాహం, తిరుకల్యాణ మహోత్సవం, మూర్తి కలశారాధన నిర్వహిస్తారు. 7వ తేదీ శుక్రవారం తెల్లవారు ఝామున 3గంటలకు సుప్రభాతం, ఆరాధన, చందనోత్తరణ, సువర్ణ పుష్పార్చన, ఉదయం 6నుంచి సాయంత్రం 6గంటల వరకూ నిజరూప దర్శన సేవ, రాత్రి 8గంటలకు నిజరూప స్వామికి అష్టోత్తర శత కలశాభిషేకం, 9గంటలకు చందన సమర్పణ, తీర్థ గోష్ఠి తదితర కార్యక్రమాలుంటాయి. 8వ తేదీ శనివారం ఉదయం 8 గంటలకు ఆరాధన హోమాలు, చందన రూపంతో నిత్యరూప దర్శనం(చందనరూప సేవ), 11 గంటలకు శ్రీవారి చక్రస్నానం, సాయంత్రం 6 గంటలకు చోరోత్సవం నిర్వహిస్తారు.9వ తేదీ అదివారం ఉదయం 10గంటలనుంచి శ్రీవారి ప్రసాదం, తదియారాధన (అన్న సమారాధన), సాయంత్రం 6గంటలకు పుష్పయాగం, ద్వాదశారాధనలు,మహా పూర్ణాహుతితో ఉత్సవ పరిసమాప్తి అవుతుంది. కావున భక్తజనులు ఈ ఉత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఆలయ ధర్మకర్తలు కాలెపు సూర్య సింహాచలం, కాలెపు నాగేశ్వరరావు,వీరలక్ష్మి, శ్రీ మదుభయ వేదాన్తా చార్య పీఠం ట్రస్టు ప్రతినిధులు శిష్టుకొల్లి సీతారామాంజనేయులు, గొల్లపూడి రామలింగేశ్వరరావు, అర్చకులు చిరంజీవి పండిట్ జీ, తదితరులు పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.


## గరగలంపాలెం రామాలయానికి లక్ష రూపాయలు విరాళం:కంబాల



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
కోరుకొండ మండలం గరగలంపాలెం రామాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. రామాలయ అలంకరణ నిమిత్తం లక్ష రూపాయలు విరాళానికి గాను, ఆదివారం 50వేల రూపాయలు నగదును గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యా లయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల మాట్లా డుతూ దేవాలయాల అభివృద్ధికి, నూతన ఆలయాల నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు,బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప,ఇనకోటి బాపన్నదొర,వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్తి వెంకటరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ మంత్రా..! ఉప ముఖ్యమంత్రా..!

- ప్రమాణం మంత్రి గాను సౌకర్యాలు ఉప ముఖ్యమంత్రిగానా .
- చట్ట బద్ధత లేని ఉప ముఖ్యమంత్రి హోదా రాజ్యాంగ విరుద్ధం.
- అందరం మంత్రులమే పవన్ కళ్యాణ్ ఒక్కరే ఉప ముఖ్యమంత్రి ఎలా !
- తోటి మంత్రులు గుసగుసలు- మేడా శ్రీనివాస్ ప్రశ్న



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి పదవిపై గవర్నర్ వివరణ ఇవ్వాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ కు పవన్ కళ్యాణ్ మంత్రా ! ఉప ముఖ్యమంత్రా ! అనే సందేహం ఆంధ్రులతో పాటుగా ఇతర ప్రాంతాల్లోను పుంకాను పుంకానులుగా చర్చ జరుగుతుంది . చట్ట బద్దంగా పవన్ కళ్యాణ్ అనుభవించే హోదా ఏమిటో మెజార్టీ ప్రజలకు అర్ధం కావటం లేదు . భాధ్యతా హితమైన మంత్రి పదవిలో ఉంటు ఉప ముఖ్యమంత్రిగా కొనసాగటం, ప్రచార హోదా పొందటం ఆశ్చర్యంగా వుంది. చట్ట విరుద్ధంగా పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో అనదికారికంగా కొనసాగుతున్నట్టు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి.ఏ జిఓ రూలు ప్రకారం, నిబంధనలు మేరకు పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారో కూటమి ప్రభుత్వమే తెలియచేయాలి . ఏపీ కేబినెట్ లో మంత్రులకు శాఖలు చట్ట బద్దంగా వున్నాయని , ముఖ్యమంత్రి వర్యులకు చట్ట బద్ధమైన సర్వ హక్కులు వున్నాయని , పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో పెట్టే ఏ సంతకానికైనా చట్ట బద్దత ఉంటుందా ! ప్రభుత్వం ఏర్పడి సుమారు 7 నెలలు కావొస్తున్నదని, ఇప్పటి వరకు పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హోదా లో పెట్టిన సంతకాలకు చట్ట బద్దత ఉంటుందా ! అలాంటి సంతకాలతో ఉన్నటువంటి ఫైల్స్ పరిస్థితి ఏమిటి ! న్యాయపరమైన వివాదాలు తలెత్తినచో పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో చేసిన సంతకానికి అర్హత ఉంటుందా అని ఆయన సందేహం వ్యక్త పరిచారు . చంద్రబాబు కూటమి సర్కార్ లో రాజ్యాంగ బద్దంగా గవర్నర్ సమక్షంలో పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణం చేసారు.
ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి, ఎమ్ డి హుస్సేన్, దుద్దే సురేష్, వర్ధనపు శరత్ కుమార్, వల్లి శ్రీనివాసరావు , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, బసా సోనియా, సుంకర వెంకట భాస్కర రంగారావు, మార్త ప్రభాకర్, ఆకుల మణికాంత్,దుద్దే త్రినాద్,వాడపల్లి జ్యోతిష్, అలజంగి రాజు, చల్లా శివ దుర్గ, చల్లా సాంబశివరావు, మాసా అప్పాయమ్మ, దడాల జ్యోతి, దడాల జ్యోతిర్మయి,చల్లా అఖిల్, చల్లా వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎల్.ఎం ఉద్యోగాలలో 113 మంది ఎంపికతో ఆదిత్య విద్యార్థుల హవా!








**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో 43 మంది, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల లో 40 మంది, ఆదిత్య బిజినెస్ స్కూల్ లో 30 మంది విద్యార్థినీ విద్యార్థులు ఐ.ఎల్.ఎం క్యాంపస్ సెలక్షన్స్ లో ఎంపిక అయ్యారని రాజమహేంద్రవరం ఆదిత్య కళాశాలల డైరెక్టర్ ఎస్.పి. గంగిరెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ సి హెచ్. ఫణికుమార్,ఎస్. కె . ఎన్.రెహమాన్, రామకృష్ణ లు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాల లో వరుసగా బి .సి .ఎ. సి కి చెందిన వారు 17 మంది వరుసగా భాను స్వరూప ఆనం, శ్రీ చైత్ర బాలాంత్రపు,కనికెళ్లి భావన, బొబ్బిలి ఆర్ష తనూజ శ్రీ, సంజన ప్రసాద్, బాలు, భాను రత్నశ్రీ, త్రిష యస్ ,సొంగ మనోజ్ఞ, గీతిక రాచర్ల, శేష నీహారిక కర్రి, మేఘన దాళవ, దుర్గ భవాని మాటూరి, యామినీ దేవి కాలేపు, జై మౌనిక చాందిని, వి .సుజాత, డి . దత్త ఇందిర , ఎస్ బేబీ ఐశ్వర్య, బి.సి. ఎ ఎ కు చెందిన సి హెచ్,శ్రీకర్,బి .సి.ఏ బి కి చెందిన వి .శ్రీ సాయి పవన్, కె .యశ్వంత్, డేటా సైన్స్ కు చెందిన దివ్యశ్రీ ,నవ్య సాయి, దేవి శ్రీ చక్రి ,సాయి సుధ, భవ్య శ్రీ రోహిణి, సాయికిరణ్, స్వరూప్ , ఎం సాయి, టీ. నిఖిల్ హర్ష ,ప్రవీణ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు చెందిన ఈషా శ్రీ చిక్కాల,జాహ్నవి ముంత, దుమిష జైన్,వీరవేంకట బహ రాత్ కుమార్ భావిరి, బాల మణికంఠ స్వామి కొప్పిశెట్టి, ఎం.పీ.సి.ఎస్ .కు చెందిన దేవి సేనాపతుల, స్నేహ దార్ల, బీ.కాం. కి చెందిన వి.నాగ శంకర్! లు 43 మంది ఎంపిక కాగా మిగిలిన రెండు కళాశాలలతో కలిపి 113 మంది ఎంపిక అవడం తమకు గర్వకారణమని కాంపిటేటివ్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఒక్కొక్కరి కి సి.టి. సి. రు.21,000లు అని తెలియజేసి తమ అభినందనలు తెలిపారు.ఆదిత్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి ,ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ డా.సుగుణారెడ్డి ప్లేస్ మెంట్ ఆఫీసర్ దుర్గారావు తదితర అధ్యాపక బృందాన్ని,సి. ఆర్.టి.టీం ను,ఎంపికైన విద్యార్థులను అభినందించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామంలో ఇరువర్గాల మధ్య కొట్లాట

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముత్తు పాడు గ్రామం బీసీ కులానికి చెందిన నలుగురు యువకులు అటుగా వెలుతున్న ఎస్సీ యువకుని చూసి అపహాస్యం తో కూడిన పరుష పదజాలంతో మాట్లాడుటవల్ల వివాదం ఏర్పడింది. ఈ విషయంలో ఎస్సీ మాల కులానికి చెందిన యువకునికి గాయాలు కాగా అతను తన వర్గీయులను తీసుకుని బీసీ కులస్తులపై తిరిగి దాడి చేయగా బీసీ కులానికి చెందిన యువకునికి తలకు గాయమైంది 9 కుట్లు పడ్డాయి.ఎస్సీ యువకులకు ఇద్దరికి గాయాలు కాగా ఒకనికి నాలుగు కుట్లు,రెండవ వానికి మూడుకుట్లు పడ్డాయి.బీసీ కులానికి చెందిన యువకుడు కాకినాడ జిజిహెచ్ లో వైద్యచికిత్స పొందు చున్నాడు. సీతానగరం ఎస్సై విషయం తెలుసుకుని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలకు సర్ది చెప్పి ఏవిధమైన అల్లర్లు జరగ కుండా పై అధికారుల ఆదేశాల మేరకు పోలీసు ఫికెటింగ్ ఏర్పాటు చేశారు.ఈ రోజు ఎస్సీ వర్గీయులు పైన, బీసీ వర్గీయులు పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీతానగరం ఎస్సై డి.రామ్ కుమార్ తెలిపారు.

## జాతీయస్థాయి బిలియర్డ్స్, స్నూకర్స్ చాంపియన్ షిప్‌లో ఉషాజ్యోతి అభినందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
జాతీయస్థాయి బిలియర్డ్స్ అండ్ స్నూకర్స్ చాంపియన్‌షిప్‌లో రాణించిన ఎస్.కె.వి.టి. ప్రభుత్వ ఇంగ్లిషు మీడియం హైస్కూల్ విద్యార్థిని ఉషాజ్యోతి నీ ఎస్ కే వి టీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏం వి ఎస్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయంలో అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ ఘనంగా అభినందన ఆశీస్సులతో సత్కారం చేశారు. ఈ సంధర్భంగా ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌లో ఇటివల జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న ఉషాజ్యోతి సబ్ జూనియర్ విభాగంలో టాప్–8లో నిలిచి రికార్డు సృష్టించింది. ప్రధానో పాధ్యా యులు ఏం.వి.ఎస్ సుబ్రమణ్యం మాట్లాడుతూ మా ఎస్ కే వి టీ స్కూల్ లో 9 వ తరగతి చదువుతున్న మా విద్యార్థిని ఉషాజ్యోతి చాంపియన్‌షిప్‌లో ఆడిన తొలిసారే జాతీయ స్థాయిలో టాప్–8లో నిలవడం గర్వకారణమని అభినందించారు.ఆమె భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించి చాంపియన్‌గా నిలవాలని ఆకాంక్షించారు. స్కూలు ఉపాధ్యాయులు బి.బి విజయ్ కుమారి,జె అప్పారావు, పి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ఘాట్లను శుభ్రం చేసిన ఆదిత్య విద్యార్థులు

- ఆదిత్య వాలంటీర్లచే సేవ్ గోదావరి కార్యక్రమం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక ఆదిత్య డిగ్రీకళాశాలల ఎన్.ఎస్.ఎస్ యూత్, రెడ్ క్రాస్ కు చెందిన 80 మంది వాలంటీర్లు గోదావరి జలాలను రక్షించాలి అనే సదుద్దేశంతో పుష్కర ఘాట్ లోని గోదావరి నది ఒడ్డున ప్లాస్టిక్ సంచులు ఏరి వేత ,వ్యర్థపదార్థాలను తొలగించుట వంటి కార్యక్రమాలను చురుకుగా చేశారు.ఈ కార్యక్రమంకు రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి అధ్యక్షత వహించగా,సెంట్రల్ జోన్ డిఎస్పి కె రమేష్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.అతిథిగా యూత్ రెడ్ క్రాస్ ఎంసి మెంబర్ డాక్టర్ జి ఎన్. వి.ఏ.బి.ఎస్.మహాలక్ష్మి హాజరయ్యారు.డీఎస్పీకే రమేష్ బాబు మాట్లాడుతూ ఆదిత్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పుష్కరాల్లోనూ శివరాత్రి దసరా ఉత్సవాలలో ఎంతో సేవ చేశారని గంగిరెడ్డి సహకారం మరువలేనని ఈ సంవత్సరం కూడా మహాశివరాత్రికి వారి సేవలు అవసర మవుతాయని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ సభ్యులు పి.వి. ఎస్. కృష్ణారావు , కె.సుధాకర్ పట్నాయక్ ,చందన రాజు, పాల్గొన్నారు.ఎం.హెచ్.ఓ. మేడం వినూత్న సహకారంతో జరిగింది.ఈ కార్యక్రమానికి శానిటరీ ఇన్స్పెక్టర్స్ ఎ . దుర్గాప్రసాద్ ,గణపతి కుమార్ హెల్పర్ వెంకట్ కానిస్టేబుల్ సిహెచ్ రాజేష్ ఎన్.ఎస్.ఎస్. టీం లీడర్స్ మౌనిష్ ,లక్ష్మి సుమ ,వినయ్, సందీప్ ,సూర్య తదితరులు విజయవంతం చేయడంలో కీలకపాత్ర వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు, పోలకొండ సాయి, కె.మహేశ్వరి పాల్గొనగా డాక్టర్ బి హెచ్ .వి. రమాదేవి సహకరించారు. ప్రతి ఆదివారం ఏదో ఒక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నందుకు వాలంటీర్లను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లను అభినందిస్తూ ప్రిన్సిపాల్స్ సిహెచ్.ఫణి కుమార్, ఎస్.కే.ఎన్. రెహమాన్, చంద్రశేఖర్, రామకృష్ణ లు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీతానగరం మండలంలో వైస్సార్సీపీ కి భారీ షాక్



**సీతానగరం వాయిస్ న్యూస్:**
జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో సీతానగరం మండలం వెదుళ్ళపల్లి గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షులు తన్నీరు త్రిమూర్తులు, తన్నీరు చిన్ని కృష్ణ, తన్నీరు నాగేశ్వరరావు, తన్నీరు శ్రీనివాసరావు, తన్నీరు మోహన్రావు, తన్నీరు మురళీమోహన్, జిత్తుగా చిట్టిబాబు, కొండేటి సూరిబాబు, చివులూరి నాగేశ్వరరావు, అల్లాడి సత్యనారాయణ లు జనసేన పార్టీలో చేరారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో బిజిపికి సానుకూల వాతావరణం

- ప్రచారంలో స్పష్టంగా గమనించా
- ఎంపీ పురందేశ్వరి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఈరోజు చాందినీ చౌక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని షకుర్ బస్తీ బిజెపి అసెంబ్లీ అభ్యర్థి కర్నైల్ సింగ్ జీ, బిజెపి నాయకులతో కలిసి ప్రచారం చేశారు. బీజేపీకి సానుకూలమైన వాతావరణం ఎన్నికల ప్రచారంలో స్పష్టంగా కన్పిస్తోందని అన్నారు. తప్పకుండా బిజెపి విజయం సాధిస్తుందని ఎంపీ పురందేశ్వరి ధీమా వ్యక్తంచేసారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఆమె ప్రచారం చేసారు. మరోపక్క పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటున్నారు.

# చిరంజీవి నేహాను ఆశీర్వదించిన ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర.ఆదివాసి జేఏసీ నాయకులు



**దేవీపట్నం, విశ్వం వాయిస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండలం, ఇందుకూరు రెవెన్యూ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త వీధి గ్రామకాపురాస్తులు సిద్ధ శ్రీనివాసు గారి ముద్దుల కుమార్తె నేహా వాణిల ఫంక్షన్ హాజరై ఆయుష్మాన్ భవ అంటూ అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, వార్డ్ మెంబర్ సోదే ఉదయ్ కిరణ్,కొమరం బాబురావు దొర తదితరులు పాల్గొన్నారు.



# రాజవొమ్మంగి మండలానికి చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మృతి

**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం , రాజవొమ్మంగి, మండలంలోని తంటికొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ దబ్బా జ్యోతి రాజు(63) సోమవారం కాకినాడ తన నివాసంలోమృతి చెందారు. జ్యోతి రాజు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబికులు తెలిపారు. ఈయన ఫారెస్ట్ సెక్షన్ అధికారిగా సూది కొండ రేంజిలో పని చేస్తూ రిటైర్డ్ అయ్యారు. రాజవొమ్మంగి, రంపచోడవరం, అడ్డతీగల, మారేడుమిల్లి మండలాల్లో పని చేయడం జరిగింది.



## తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్. ఎం. పి వైద్యునికి తోటి ఆర్ ఎం పి వైద్య మిత్రులు చేయూత





**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కాచవరం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు( ఆర్ఎంపి ) తాత బాలయోగి (54) తీవ్రమైన కాలేయ వ్యాధి(లివర్ సిర్రోసిస్)తో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న తోటి గ్రామీణ వైద్యులు బాలయోగి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబానికి మనో ధైర్యం కలిపించి చింతూరు డివిజన్ ముంపు మండలాల గ్రామీణ వైద్యుల సహాయక సంఘం తరుపున 25,500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాలయోగి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ఎస్.కె అనీఫ్ మరియు కూనవరం మండల అధ్యక్షులు, అయినబోయిన సురేష్ మాట్లాడుతూ..తోటి సీనియర్ గ్రామీణ వైద్య మిత్రుడు తాత బాలయోగి లివర్ సిర్రోసిస్ వ్యాధితో అనారోగ్యానికి గురికావడం చాలా బాధాకరమని వారు త్వరగా కోలుకోవాలని,సాటి మిత్రుడు ఆపదలో ఉన్నాడని తెలుసుకొని తోటి మిత్రులకు బాలయోగి ఆరోగ్య పరిస్థితులను వివరించామని దానికి స్పందించిన గ్రామీణ వైద్య మిత్రులు మానవత దృక్పథంతో తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అగ్ని బాధిత కుటుంబాలకు చేయూత

**- ఎటపాక మండల వైసిపి నాయకుల చేతుల మీదుగా**



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలోని నల్లకుంట పంచాయతీకి చెందిన ఊయిక ఇరమయ్య, తెల్లం రాములమ్మ నివాసం ఉంటున్న ఇండ్లు ఆదివారం సాయంత్రం పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. కళ్ళముందే ఇండ్లు కాలిపోవడంతో చేసేదేమీ లేక ఇరు కుటుంబాలు నిరాశ్రయులై కట్టుబట్టలతో మిగిలారు. దాంతో ఈ విషయం తెలుసుకున్న ఎటపాక మండల వైసీపీ నాయకులు స్థానిక ఎమ్మెల్సీ అనంత (బాబు) ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా, వారి సహకారంతో ఎటపాక మండల వైసిపి నేతృత్వంలో సోమవారం అగ్ని బాధిత నిరుపేద కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు, నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటరామారావు (పెద్దోడు), రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి) , గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల ఉపసర్పంచ్ తోట శశికుమార్, మండల యువజన నాయకుడు ముత్తిబోయిన రాము , దారా రవి, కోడూరి నవీన్, దారా రమేష్ , కురసం రాజశేఖర్ , తెల్లం నారాయణ, సర్పంచ్ తెల్లం రాములమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద "ఆదియోగి" విగ్రహం

**ద్వారపూడిలో నిర్మాణం- ఈనెల 26న ప్రారంభం**



ద్వారపూడి, విశ్వంవాయిస్ న్యూస్: ఆంధ్రా శబరిమలగా ప్రసిద్ధిగాంచిన ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల్లోనే అతిపెద్ద ఆదియోగి విగ్రహాన్ని నిర్మించారు.60 అడుగుల ఎత్తు 100 అడుగుల వెడల్పుతో ఈ విగ్రహాన్ని అద్భుతంగా తీర్చి దిద్దుతారు. మహాశివరాత్రి రోజున(ఈనెల 26) ఈ విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు ఈసా యోగా కేంద్రంలో 112 అడుగుల ఎత్తు 82 అడుగుల వెడల్పుతో నిర్మించిన విగ్రహం భక్తుల ఆదరణ విశేషంగా పొందుతుంది. ఆ విగ్రహం రూపంలోనే ద్వారపూడిలో బిక్కవోలు మండలం కొమరిపాలెం కు చెందిన శిల్పి పెద్ద రాఘవ బృందం పదినెలలు పాటు శ్రమించి ఈ విగ్రహాన్ని రూపొందించారు. పూర్తిగా సిమెంట్ తో సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఈ విగ్రహాన్ని నిర్మించినట్లు ఆలయ గురుస్వామి ఎస్ఎల్ కనకరాజు తెలిపారు.

# ఏజెన్సీలో ఇద్దరు మావోల లొంగుబాటు

**- వివరాలు వెల్లడించిన ఓఎస్డి జగదీష్ ఆడహళ్లి**
**- ఎటపాక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం**



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఇద్దరు మావోయిస్టు దళ సభ్యులు చింతూరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఎటపాక పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఆదేశాల మేరకు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంపచోడవరం ఓఎస్డీ జగదీష్ ఆడహళ్లి వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా చింతగుప్ప పోలీస్ స్టేషన్ పరిధి తడిమెట్ల గ్రామస్తుడు సోడి ఉంగా అలియాస్ శ్రీను , జేగురుగొండ గ్రామానికి చెందిన ఎల్ఓఎస్ సభ్యుడు హేమాల భీమా సీపీఐ మావోయిస్టు పార్టీ కలహాడ్ ఏరియా కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. 2016లో సోడే ఉంగా మావోయిస్టు పార్టీ పాటలకు ఆకర్షితుడై జేగురుగొండ ఏరియా ఎల్ఓఎస్ కమిటీ సభ్యుడుగా జాయిన్ అయ్యాడు. సెప్టెంబరు 2018లో తుర్కీ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇతనికి రెండు చోట్ల బులెట్ గాయాలయ్యాయి. 2022లో కలహాడ్ కమిటీ మీటింగ్ లో ఏరియా కమిటీ సభ్యుడుగా కొనసాగాడు. వీరిరువురు రాష్ట్రంలో అనేక హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారని తెలిపారు. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలతో విసుగు చెంది జనజీవన స్రవంతిలో కలిసేందుకుగాను పోలీసుల ఎదుట లొంగి పోయారని ఓఎస్డి జగదీష్ అడహళ్లి మీడియాకు తెలియజేశారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ అవసాన దశకు చేరుకుందని అమాయక గిరిజనులకు మాయ మాటలు చెప్పి దళంలో చేర్చుకుంటున్నారని పార్టీని వీడి లొంగిపోయే మావోయిస్టులకు ప్రభుత్వం ద్వారా మంచి పునరావాసం కల్పిస్తామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, ప్రేరణ, పరివర్తన వంటి కార్యక్రమాలతో యువత చెడు మార్గాల్లోకి వెళ్ళకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఓఎస్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఏఎస్పి పంకజ్ కుమార్ మీనా, సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ చౌరాసియా, ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపరాజు, ఎస్సై అప్పలరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## భగవంతుని కటాక్షం అందరికీ ఉండాలని కోరిక

**- టిఎన్టియుసి (ఆర్.యు)అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్**
**- ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించిన కనకమేడల**

**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** భగవంతుని కటాక్షం అందరికీ ఉండాలని తన కోరిక అని టిఎన్టియుసి (ఆర్.యు) అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక ఐటీసీ కంపెనీలో ఇటీవల జరిగిన యూనియన్ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలుపొందిన టిఎన్టియుసి (ఆర్.యు) అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ తమ కుటుంబ సభ్యులతో సోమవారం దుమ్ముగూడెం మండలంలోని చిన్న అరుణాచలంగా పేరుగాంచిన నరసాపురం గ్రామంలోని శివాలయంలో, అలాగే ఎటపాక గ్రామంలోని పురాతన అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, టిఎన్టియుసి ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాటి సంపత్, పోటు రాంబాబు, తెలుగు యువత నాయకులు వల్లభనేని చందు, పోటు నరేష్, రవీంద్ర, పోటు వెంకన్న, లంక హరీష్, బాచినేని శ్రీకాంత్, దుద్దుకూరి.రాము, పాలడుగు నవీన్, సద్దెనపు సత్యనారాయణ, కొత్తూర్తి



శ్రీకాంత్, ఇలసాగరపు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమతా సేవాసమితి 30 ఏళ్ళ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

**- యువత ఉద్యోగాలు పొందేలా మార్గదర్శనం చేస్తాం**
**- సమితి వ్యవస్థాపకులు మేడిశెట్టి తిరుమలకుమార్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఉదాత్త ఆశయాల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటామని సమతా సేవాసమితి వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఆదా యపనులశాఖ చీఫ్ కమిషనర్ మేడిశెట్టి తిరుమలకుమార్ చెప్పారు. సమతా సేవాసమితి 30 వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం సాయంత్రం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో జరిగింది.ప్రొఫెసర్ కె.సుమన్ చంద్ర ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తిరుమల కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో వ్యవస్థాపక కార్యదర్శి సానబోయిన రామారావు, సమితి అధ్యక్షుడు,రిటైర్డ్ తహసీల్దార్ కె. చంద్రశేఖర్, వాణిజ్యపన్నుల శాఖ రిటైర్డ్ జాయింట్ కమిషనర్ కె.వి.జగదీశ్వర్, ఉపాధ్యక్షుడు పెదపట్నపు గంగాధరరావు, వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు గుమ్మడి సమర్పణ రావు తదితరులు పాల్గొన్నారు. మేడిశెట్టి తిరుమలకుమార్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు హాజరయ్యే యువతకు సరైన గైడెన్స్, శిక్షణ ఇవ్వ డానికి సమతా సేవాసమితి స్థాపించి ఎంతోమంది ఉద్యోగాలు పొందేలా చేయగలిగామని గుర్తు



చేశారు. సమాజంలో అందరూ చదువు కోవాలనేది తమ సంస్థ లక్ష్మని,విద్య ఉద్యోగ,రాజకీయ, ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఒకతరానికి ప్రాతినిధ్యం వహించిన సమతా సేవాసమితి సమాచారాన్ని నిక్షిప్తం చేయ డానికి 30 వసంతాల ఈ ప్రత్యేక సంచిక ప్రచు రించామన్నారు. సాంఘీక సంక్షేమ వసతి గృహాలకు అవసరమైన సదు పాయాలు కల్పించాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మంచి అవ కాశాలు కల్పిం చడానికి కృషి చేస్తామని తిరుమల కుమార్ చెప్పారు. సానబోయిన రామారావు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి సమతా సేవా సమితి ద్వారా మళ్ళీ మరింత అధికంగా సహాయ సహ కారాలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో బలహీన వర్గాల నాయకులు ఎల్.వి. ప్రసాద్,బి.జార్జి ఆంటోని తదితరులు పాల్గొన్నారు.

## సంపన్నులు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసే కేంద్ర బడ్జెట్

**సామాన్యులు, రైతు-కూలీ, కౌలు రైతులకు ప్రయోజనం చేకూరని బడ్జెట్**
**ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర బడ్జెట్లో తీరని అన్యాయం : సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఎస్.కిరణ్ కుమార్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వికసిత్ భారత్ -2047 లక్ష్యమంటూ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ (50,65,345 కోట్లు) సంపన్నులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేదే తప్ప, సామాన్యులకు,రైతు కూలీలకు, కౌలు రైతులకు ఏం ప్రయోజనం లేదని సిపిఐ (ఎంఎల్) న్యూడె మోక్రసీ రాజ మండ్రి కార్యదర్శి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో విమర్శించారు. కంద్ర ప్రభుత్వం బడ్జెట్లో మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను అడియాసలు చేసింది. విభజన హామీలను పక్కనపెట్టి, రాష్ట్రానికి మొండి చేయి చూపించింది. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, ఐఐఎస్ ఈఆర్, గిరిజన యూనివర్సిటీ, సెంట్రల్ యూని వర్సిటీ, దుగ్గరాజుపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ స్టీల్ ప్లాంట్, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధుల ప్రస్తావనే లేదు. నిధులు కేటా యించకుండా ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది.దేశంలో నూటికి 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసారంగానికి కేవలం 2.51 శాతం (1,71,437 కోట్లు) కేటా యించి చేతులు దులుపుకున్నది. ఎరువుల సబ్సిడీలో 3,412 కోట్లకు కోత విధించింది. వ్యవసాయ కూలీల, కౌలు రైతుల గురించి బడ్జెట్లో కనీస ప్రస్తావనే లేకుండా పోయింది. అంతకాకుండా పంట లకు గిట్టుబాటు ధరలు, కనీస మద్దతు ధరలు సంబంధించి బడ్జెట్లో జాడే లేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 2020-21 బడ్జెట్లో 1,11,170.86 కోట్లు కేటాయిస్తే నేటి బడ్జెట్లో 86 వేల కోట్లు మాత్రమే కేటాయించడం గ్రామీణ ప్రజల ఉపాధి పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లం అవుతున్నది. విద్య, వైద్య రంగాలకు సైతం అరాకొర నిధులే కేటాయించారని వారు తెలిపారు. ఆదాయపన్ను పరిమితిని 12 లక్షలకు పెం చడం మిన హాయించి, సామాన్యులకు ఒరిగిం దేమీ లేదు. ఇది అంకెల గారడి బడ్జెట్ మాత్రమేనని అ న్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఈ బడ్జెట్లో 5,396 కోట్లు కేటాయిస్తే నిర్వాసితుల పరిహారం, పునరావాసం గురించి కనీస ప్రస్తావనే లేదు.

# స్వర్ణాంధ్ర బహుముఖ సేవలు ప్రశంసనీయం

**- వృద్ధాశ్రమం 21వ వార్షికోత్సవ వేడుకలో వక్తలు**
**- వృద్ధులకు రగ్గులు, నిత్యావసరాలు, నగదు అందజేత**
**- స్వర్ణాంధ్ర సేవలు విస్తరణకు ప్రణాళికలు**
**- డాక్టర్ గుబ్బల రాంబాబు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు సమాజంలో అవసరార్ధులకు అందజేస్తున్న బహుముఖ సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక లాలాచెరువు వద్దగల స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం 21వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం స్వర్ణాంధ్ర నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అధ్యక్షతన జరిగాయి.ఈ వేడకలో ముఖ్య అతిథులుగా విశ్రాంత ఆర్డిఓ ఎం జితేంద్ర, విశ్రాంత అడిషనల్ ఎస్పీ వి గోపాలకృష్ణ, టెలికం విశ్రాంత డిజిఎం కెవి చలపతి రావు,ఇంజనీర్ ఓం ప్రకాష్, వై రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ సమాజం లోని అనేక వర్గాల వారి అవసరాలను గుర్తెరిగి సేవలు అందించడం అనేది అభినందనీయమన్నారు. కేవలం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజన సదుపాయం కల్పించడమే కాకుండా వారి అవసరాలన్నింటినీ గుర్తించే సేవ చేయడం అనేది డాక్టర్ రాంబాబుకే చెల్లిందన్నారు. అలాగే కోవిడ్ సమయంలో చేసిన సేవలే కాకుండా నిత్యం నిరాశ్రయులకు, అవసరార్ధులకు భోజనం పెట్టడం, చిరు ఉద్యోగులకు గొడుగుల అందజేయం, మహిళలకు కుట్టు, ఇతర చేతి వృత్తులలో శిక్షణ, యువతకు కంప్యూటర్ శిక్షణ వంటి బహుముఖ సేవలు అందించడం గుబ్బల రాంబాబు కు సమాజం పట్ల ఉన్న నిబద్ధత, అంకితభావానికి అద్దం పడతాయన్నారు. డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ద్వారా అందజేస్తున్న సేవలను మరింత విస్తృత పరచడానికి ప్రణాళికా బద్ధంగా ముందుకు





వెళుతున్నామన్నారు. తమ సంస్థను భోజనం పెట్టమని ఎవరూ అడగలేదని, అయితే 21 సంవత్సరాల క్రితం క్వారీ ప్రాంతంలోని వృద్ధులకు ఒక్కపూట భోజనం కూడా అందడం లేదని గుర్తించి వారి అవసరాన్ని గుర్తించి స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం ద్వారా వృద్ధలకు భోజనం పెట్టే సేవకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. అవసరార్ధులు కోరితే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేసుకున్న బాలింతలకు అవసరమైన భోజనాన్ని క్యారేజి రూపంలో అందించడానికి స్వర్ణాంధ్ర సిద్ధంగా ఉన్నామన్నారు. కుల, మతాతలకు అతీతంగా వృద్ధులకు చెల్లింపు విధానంలో ఆశ్రయం కల్పించడానికి శబరిరామ్ ఆశ్రమం అందుబాటులోకి తెచ్చామన్నారు. దాతలు అందిస్తున్న సహకారంతోనే తాము ఈ సేవలు చేయగలుగుతున్నామన్నారు. దాతలు ఇదే సహకారాన్ని నిరంతరం అందజేయాలని కోరారు. ముందుగా అతిధుల చేతుల మీదుగా 21వ వార్షికోత్సవం కేక్‌ను కట్ చేసి వృద్ధులకు తినిపించారు. అనంతరం రగ్గులు, నిత్యవసరాలు, రూ.100 నగదును ఆశ్రమంలోని వృద్ధులకు ముఖ్య అతిథుల చేతులు మీదుగా అందజేశారు. అనంతరం అతిథులను దుశ్శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. జాతీయ ట్రైనర్ కె నాగిరెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హేండ్స్ అనూప్ జైన్, వెంకటరత్నం, స్వర్ణాంధ్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంత్యోదయ బడ్జెట్ - రొంగల గోపీశ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్ర బడ్జెట్ 2025 అన్ని వర్గాల అభివృద్ధికి చెందిన సమతుల్య బడ్జెట్ అని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీశ్రీనివాస్ అన్నారు. స్వర్గీయ గురజాడ అప్పారావు సూక్తి "దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్" అని ప్రశంగం ప్రారంభించిన ఆర్థిక మంత్రి నిర్మలమ్మ సబ్ కా వికాస్ తో వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ ప్రవే శపెట్టారు. పేదరికం లేని సమాజం అందరికి విద్య వైద్యం ఉపాధి కలిపిస్తూ ప్రపంచానికి అన్నపూర్ణగా భారత్ ని నిలిపే బడ్జెట్ ఇది. నిర్మలమ్మ 8వ బడ్జెట్ 2014 ముందు అస్తవ్యస్తంగా ఉన్న భారత్ ఆర్థిక స్థితి నుండి ఈ రోజు ప్రపంచంలో మూడవ ఆర్థిక శక్తిగా నిలిచే దిశగా పయనిస్తుంది. చారిత్రాత్మకంగా వ్యవసాయం, వస్తు ఉత్పత్తి, తయారీ రంగం, భారీ సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు, ఎమ్ ఎస్ ఎం ఈ అభివృద్ధి ద్వారా ఎగుమతులలో చరిత్ర సృష్టించే దానిలో గ్రామీణ పట్టణ ప్రజలు మహిళలు యువత ఎస్సీ ఎస్టీ బిసి సమాజం భాగ స్వామ్యం అవ్వనున్నారు. పెద్ద ఎత్తున వృత్తి వ్యాపార ఉద్యోగ కల్పన జరగనున్నది. వ్యవసాయం, ఎం ఎస్ ఎం ఈ పెట్టుబడులు ఎగుమతులు ప్రధాన ఇంజన్లు గా సంస్కరణలు చేస్తూ వికసిత్ భారత్ గమ్యాన్ని ఈ బడ్జెట్ నెరవేరుస్తుంది. విద్యుత్, గనులు, పన్నులలో సంస్కరణలు చేశారు. కాంగ్రెస్ పాలనలో 12 లక్షలు సంపాదిస్తే పన్నుగా 2 లక్షలు ప్రజలు చెల్లించేవారు కానీ ఆ పన్ను మినహాయింపు ఇచ్చారు. టాయ్ హబ్ పరిశ్రమల హబ్ పర్యాటక హబ్ లు గా భారత్ ఉండనున్నది. వైద్య రంగంలో కీలక నిర్ణయాల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించనున్నారు.

సినీ వాయిస్ CINEMA



## బీచ్‌లో తెలుగమ్మాయి
# వేరే లెవెల్ గ్లామర్ షో!

తెలుగమ్మాయి జ్ఞానేశ్వరి కంద్రేగుల గురించి అందరికీ తెలిసిందే. షార్ట్ ఫిల్మ్స్ చేసుకుంటూ తన కెరీర్‌ను స్టార్ట్ చేసిన ఆమె.. యాంకర్ ప్రదీప్ పెళ్లి చూపులు షోతో లైమ్ లైట్‌లోకి వచ్చింది అమ్మడు. సెన్సేషనల్ బ్యూటీగా మారిపోయింది. అప్పటి నుంచి వరుస ఆఫర్లు అందుకుని బిజీ బిజీగా గడుపుతోందనే చెప్పాలి. అయితే కెరీర్‌పరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ.. సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో సందడి చేస్తుంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఫుల్ యాక్టివ్‌గా తన ఫాలోవర్స్‌ను భారీ పెంచు కుంటోంది బ్యూటీ. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ విషయాతో పాటు గ్లామరస్ పిక్స్, వీడియోలను ఫ్యాన్స్‌ను అలరిస్తోంది. కొంతకాలంగా అందాలను వేరే లెవెల్‌లో అందాలు ఆరబోస్తోంది. జ్ఞానేశ్వరి స్కిన్ షోకు కుర్రాళ్లంతా మైండ్ బ్లాక్ అవ్వడం ఖాయం. ఆమె పిక్స్.. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గానే ఉంటాయి. దీంతో తన క్రేజ్ పెంచుకుంటూ నే ట్రెండింగ్‌లో ఉంటోంది అమ్మడు. తాజాగా అదిరిపోయే పిక్స్ ను షేర్ చేసింది జ్ఞానేశ్వరి కంద్రేగుల. ఫేమస్ టూరిస్ట్ స్పాట్ అయిన బీచ్ లో బోటు షికారు చేస్తూ కనిపించింది. గ్రీన్ కలర్ బికినీ వేసుకున్న అమ్మడు.. పోజ్ కేక పుట్టించేలా ఉంది. థైస్ అండ్ స్కిన్ షో అయితే మైండ్ బ్లాకే. ఎక్స్ప్రెషన్స్ కూడా ఓ రేంజ్ లో ఉన్నాయి. ప్రస్తుతం తెలుగమ్మాయి కొత్త పిక్స్ నెట్టింట ఫుల్ వైరల్ అవుతున్నాయి. అందరినీ అట్రాక్ట్ చేస్తున్నాయి. నెటిజన్లు కూడా పిక్స్ సూపర్ అని కామెంట్లు పెడుతున్నారు. లైకులు కొడుతూ కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. థైస్ షో అదిరి పోయిందని చెబుతున్నారు. రోజు రోజుకు అమ్మడు గ్లామర్ గేట్లు ఎత్తేస్తున్నట్లు ఉందని చెబుతున్నారు. ఏదేమైనా నెట్టింట సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని అంటున్నారు. రీ షేర్ చేస్తూ పిక్స్‌ను ఇంకా వైరల్ చేస్తున్నారు.


## అంతర్జాతీయ గాయకుడితో 'బుట్ట బొమ్మా' గాయకుడు షో

అంతర్జాతీయ పాప్‌స్టార్స్ ఇటీవలి కాలంలో ఇండియాలో మ్యూజిక్ షోలు నిర్వహించేందుకు ఆసక్తిగా ఉన్నారు. ముంబై, బెంగళూరుతో పాటు హైదరాబాద్‌కి పెరుగుతున్న ఇమేజ్‌కి అనుగుణంగా భారీ కాన్సెర్టుల నిర్వహణకు ఇటీవల ప్లాన్ చేస్తుండడం ఆసక్తికరం. ఇప్పుడు పాపులర్ గ్లోబల్ మ్యూజిక్ ఐకాన్ ఎడ్ షీరన్ హైదరాబాద్‌లో తన తొలి మ్యూజిక్ కాన్సెర్ట్ ప్లాన్ చేయడం సంగీత ప్రియుల్లో ఆసక్తిని కలిగిస్తోంది. హైదరాబాద్‌లో జరిగే మొట్ట మొదటి అంతర్జాతీయ కచేరీలో ఎడ్ షీరన్‌తో పాటు 'బుట్ట బొమ్మా' గాయకుడు అర్మాన్ మాలిక్ తన ప్రదర్శనతో రక్తి కట్టించనున్నారు. ఫిబ్రవరి 2న రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగే మొట్టమొదటి అంతర్జాతీయ కచేరీతో హైదరాబాద్ ఒక చారిత్రాత్మక ఘట్టానికి తెర తీయబోతోంది. గ్లోబల్ మ్యూజిక్ ఐకాన్ ఎడ్ షీరన్ రాకతో హైదరాబాద్ తన మొట్టమొదటి అంతర్జాతీయ కచేరీని నిర్వహిస్తున్న ఘనతను సాధించనుంది. ముంబైలో ఎడ్ షీరన్‌తో కలిసి ఆర్మాన్ మాలిక్ భారీ ప్రదర్శనతో అదరగొట్టగా, ఇప్పుడు రెండోసారి ఇద్దరు దిగ్గజాలు కలిసి అభిమానులను ఉర్రూతలూగించబోతున్నారు. భారతీయ పాప్ సంచలనం అర్మాన్ మాలిక్ ఒక ప్రత్యేక ప్రదర్శనగా ఎడ్ కోసం ప్రారంభోత్సవ వేడుకను ప్లాన్ చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. అల వైకుంఠపురములో చిత్రంలో 'బుట్టా బొమ్మా..' పాటతో తెలుగు వారి మనసులు గెలుచుకున్న గాయకుడు ఆర్మాన్ కెరీర్‌లో ఎన్నో చార్ట్ బస్టర్ పాటలను ఆలపించారు. యు, కంట్రోల్ వంటి హిట్ పాటలు అతడి ఖాతాలో ఉన్నాయి. అర్మాన్ భారతీయ సంగీతాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడంలో ముందంజలో ఉన్నారు.



భారతీయ సాంప్రదాయ పాప్‌ను, అంతర్జాతీయ పాప్‌తో మిళితం చేసే సామర్థ్యం అతడికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిపెట్టింది. అత్యంత శక్తివంతమైన ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో ఎడ్ షీరన్ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షిస్తూనే ఉన్నారు. ఇది ఎడ్ షీరాన్ హిట్ ట్రాక్ ప్రత్యేక భారతీయ రీమిక్స్ కావడంతో భారతదేశంలోను యువతను ఉర్రూతలూగించింది.

## కబీర్ సింగ్, యానిమల్ సినిమాలకు రిఫరెన్స్‌గా చైతూ !



అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందిన తండేల్ సినిమా ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ నిన్న హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో తండేల్ జాతర పేరుతో ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించగా ఆ ఈవెంట్‌కు సందీప్‌రెడ్డి వంగా చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సందీప్‌రెడ్డి వంగా నాగచైతన్యపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మనం కొందరు వ్యక్తుల్ని చూసిన వెంటనే ఇష్టం కలుగుతుందని, పరిచయమున్నా లేకపోయినా వారిని ఇష్టపడతామని, తాను కేడీ సినిమాకు వర్క్ చేసేటప్పుడు చైతన్య ఆ సెట్స్‌కి అప్పుడప్పుడూ వచ్చేవాడని, ఆ టైమ్ నుంచే తనకు చైతన్య అంటే ఇష్టమని వెల్లడించాడు సందీప్. అంతేకాదు, రియల్ లైఫ్‌లో చైతన్య వేసుకునే కాస్ట్యూమ్స్, లంబోర్ఘిని డ్రైవ్ చేసే విధానం అంటే తనకెంతో ఇష్టమని చెప్పిన సందీప్, మరో ఇంట్రెస్టింగ్ విషయాన్ని కూడా తెలిపాడు. తన కబీర్ సింగ్, యానిమల్ సినిమాల కాస్ట్యూమ్ డిజైనర్‌కు మీరు రియల్ లైఫ్ లో వేసుకునే బట్టల ఫోటోలను రిఫరెన్స్‌గా చూపించి హీరోకు అలాంటి స్టైలింగ్ కావాలని అడిగానని సందీప్ తెలిపాడు. ఈ విషయాన్ని తానెప్పుడూ ఎక్కడా చెప్పలేదని, ఇప్పుడే చెప్తున్నా అని సందీప్ ఈ సందర్భంగా అన్నాడు. గతంలో చైతన్య సినిమా మజిలీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి వచ్చానని, ఆ సినిమా బ్లాక్ బస్టర్ అయిందని, ఈ సినిమా కూడా అలానే హిట్ అవాలని సందీప్ అన్నాడు.

క్రీడా వాయిస్

### భారత్ ఆల్ రౌండ్ షో..
## 150 పరుగుల తేడాతో భారీ విజయం



ఐదో టీ20 మ్యాచ్‌లోనూ ఇంగ్లాండ్ టీమ్ ఓటమిని మూటగట్టుకుంది. భారీ లక్ష్య ఛేదనతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లీష్ జట్టు.. భారత బౌలర్ల దెబ్బకు కుదేలైంది. వరుస ఓవర్లలో వికెట్లను కోల్పోయింది. 10.3 ఓవర్లలోనే 97 పరుగులకు ఆలౌటయ్యింది. దీంతో టీమిండియా 150 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందుకుంది. ఫలితంగా ఐదు మ్యాచ్ ల సిరీస్ ను 4-1 తేడాతో విజయవంతంగా ముగించింది. ఇంగ్లాండ్ జట్టులో దూకుడుగా ఆడిన ఫిల్ సాల్ట్ 55(23 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్ ల సాయంతో 55 పరుగులు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. అతడు 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కానీ అతడి దూకుడికి శివమ్ దూబె అడ్డుకట్ట వేశాడు. అతడు.. సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన ధ్రువ్ జురెల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు.ఆ తర్వాత జాకబ్ బెతల్ 10(7 బంతుల్లో 1 సిక్స్ సాయంతో 10) మాత్రమే రెండంకెల స్కోర్ చేశాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమైపోయారు. హ్యారీ బ్రూక్ 2(4), లివింగ్‌స్టన్ 9(5), బ్రైడన్ కార్స్ 3(4), ఓవర్టన్ 1(3) నామమాత్రపు స్కోర్లు చేశారు. ఇక రీఎంట్రీ ఇచ్చాక తనకు వచ్చిన రెండో అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు మహ్మద్ షమీ. అతడు మూడు వికెట్లతో చెలరేగాడు. బ్యాటింగ్ లో సెంచరీతో చెలరేగిన అభిషేక్ శర్మ.. బౌలింగ్ లోనూ రెండు వికెట్లు పడగొట్టాడు. వరుణ్ చక్రవర్తి, శివమ్ దుబే కూడా తలో రెండు వికెట్లు తీశారు. రవి బిష్ణోయ్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన టీమిండియాలో అభిషేక్ శర్మ సెంచరీతో మెరిశాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో టీమిండియా 9 వికెట్లు కోల్పోయి 247 పరుగులు చేసింది. తిలక్ (24), శి వమ్ దూబె (30) తప్ప ఇతర బ్యాటర్లు అంతగా రాణించలేదు.

# రంజీ ట్రోఫీలో మైండ్ బ్లాక్ మూమెంట్..



రంజీ ట్రోఫీలో మరో సంచలనం నమోదైంది. 200, 300 పరుగులు కాదు ఏకంగా 376 పరుగుల లక్ష్యాన్ని వికెట్ కోల్పోకుండా కరగదీసి ప్రపంచ రికార్డును క్రియేట్ చేశారు రంజీ బ్యాటర్లు. దీంతో సదరు జట్టు చరిత్రలోనే నిలిచిపోయే భారీ విజయాన్ని అందుకుంది. తాజాగా ఒడిశాతో జరిగిన మ్యాచ్ లో సర్వీసెస్ టీమ్ ఈ ఘనత సాధించింది. సర్వీసెస్ ఇన్నింగ్స్ లో ఓపెనర్లలో శుభం రోహిల్లా (270 బంతుల్లో 30 ఫోర్ల సాయంతో 209 నాటౌట్) ద్విశతకం బాదగా.. సూరజ్ వశిష్ట (246 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 154 నాటౌట్) శతకాన్ని బాదాడు. దీంతో 376 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సర్వీసెస్ జట్టు 85.4 ఓవర్లలో వికెట్ కూడా కోల్పోకుండా లక్ష్యాన్ని ఛేదించింది. ఫలితంగా ఒడిశాపై సర్వీసెస్ జట్టు విజయాన్ని అందుకుంది. అయినప్పటికీ నాకౌట్ దశకు అర్హత సాధించలేకపోయింది.

సర్వీసెస్ ఖాతాలో పలు రికార్డులు

ఈ మ్యాచ్ విజయంతో సర్వీసెస్ జట్టు పలు రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. రంజీ ట్రోఫీ చరిత్రలోనే వికెట్ నష్టపోకుండా అత్యధిక లక్ష్యాన్ని ఛేదించిన జట్టుగా నిలిచింది. మొత్తంగా రంజీల్లో అత్యధిక లక్ష్యాన్ని ఛేదించిన రెండో జట్టుగా ఘనత సాధించింది. గతేడాది రైల్వేస్ టీమ్.. త్రిపురతో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 378 పరుగుల లక్ష్యాన్ని 5 వికెట్ల నష్టంతో ఛేదించి అగ్రస్థానంలో నిలిచింది. అలానే ఫోర్త్ హైయెస్ట్ ఇన్నింగ్స్‌లో వికెట్ కోల్పోకుండా అత్యధిక స్కోర్ చేసిన జట్టుగా సర్వీసెస్ ప్రపంచ రికార్డును నెలకొల్పింది. గతంలో (1998-99 దేశవాళీ సీజన్ లో) పాకిస్థాన్ కు చెందిన సర్గోధా క్రికెట్ టీమ్.. లహోర్ సిటీ జట్టుపై ఫోర్త్ హైయెస్ట్ ఇన్నింగ్స్ లో వికెట్ కోల్పోకుండా 332 పరుగులు సాధించింది. ఇప్పుడా ఆల్ టైమ్ రికార్డును సర్వీసెస్ 376 పరుగులతో అధిగమించింది.

# అభిషేక్ శర్మ ఊచకోతకు ముకేశ్ అంబానీ షాక్ !



కొడితే కొట్టాలిరా సిక్స్ కొట్టాలి.. ఆడితే ఆడాలిరా రఫ్ఫాడాలి.. ప్రస్తుతం ఈ పాట టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాట్ నుంచి క్రికెట్ ప్రియులకు గట్టిగా వినపడింది. కొడితే సిక్స్, లేదంటే బాదితే బౌండరీ అంటూ కళ్లు చేదిరో షాట్లతో మైదానాన్ని అంతలా హోరెత్తించాడు. 37 బంతుల్లోనే 270.3 స్ట్రైక్ రేట్ తో మెరుపు సెంచరీ చేసిన అతడు.. మొత్తంగా 7 ఫోర్లు, 13 సిక్స్ లతో 54 బంతుల్లో 135 పరుగులు చేశాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో టీమిండియా 9 వికెట్లు కోల్పోయి 247 పరుగులు చేసింది. ఈ క్రమంలోనే అభిషేక్ శర్మ పలు రికార్డులను తన పేరిట లిఖించు కున్నాడు. టీ20ల్లో భారత తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన క్రికెటర్ గా నిలిచాడు. టీ20లో భారత్ తరఫున సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీని నమోదు చేశాడు. అలాగే 17 బంతుల్లోనే అర్ధ శతకం బాది వేగవంతమైన ఫిఫ్టీల జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. ఇంకా ఓ ఇన్నింగ్స్ లో భారత్ తరఫున అత్యధిక సిక్స్ లు బాదిన క్రికెటర్ గానూ ఘనత సాధించాడు. మొత్తంగా ఈ ఐదు మ్యాచుల సిరీస్ లో అతడు 55.80 యావరేజ్, 219.68 స్ట్రైక్ రేట్ తో 279 పరుగులు సాధించాడు. ఇందులో ఓ సెంచరీ, ఓ అర్ధ శతకం, 24 ఫోర్లు, 22 సిక్స్ లు ఉండటం విశేషం.అయితే అభిషేక్ శర్మ బాదే ప్రతీ షాట్ కు స్టేడియం అంతా అభిమానుల చప్పట్లు, కేరింతలు, ఈలలు, గోలలతో హోరెత్తింది. ఈ మ్యాచ్ వీక్షించేందుకు వచ్చిన అమితాబ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్, ఆమిర్ ఖాన్, రాజీవ్ శుక్లా, ముకేశ్ అంబానీ, రిషి సునాక్, మనోజ్ బదాలే, నారాయణ మూర్తి కూడా.. అభిషేక్ శర్మ ఇన్నింగ్స్ చూసి చప్పట్లతో అభినందించారు. అతడి ధనాధన్ సునామీ ఇన్నింగ్స్ ను బాగా ఆస్వాదించారు. ఈ క్రమంలోనే ముకేశ్ అంబానీ అయితే సీట్ లో నుంచి లేచి నిలబడి మరీ చప్పట్లు కొడుతూ అభిషేక్ ను అభినందించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయింది. నెటిజన్లు.. అంబానీ అభిషేక్‌ను ఎత్తుకెళ్లిపోతాడేమోనని సరదాగా కామెంట్లు చేస్తున్నారు.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- కెరీర్ వాయిస్
- క్రీడా వాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com